సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
ఆదివారం 13 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 195
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM




## ఈయూ, మెక్సికోపైనా సుంకాలు

ఆగస్టు 1 నుంచి 30 శాతం సుంకాలు
డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ,జూలై12(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యూరోపియన్ యూనియన్ (ఈయూ) మరియు మెక్సికో నుంచి దిగుమతి అయ్యే అన్ని వస్తువులపై ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి

మిగతా 2 లో..



## నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్

హైదరాబాద్,జులై 12(సాక్ష్యం): తెలంగాణలో బోనాల జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. ఇప్పటికే గోల్కొండ బోనాలు ముగియగా సికింద్రాబాద్

మిగతా 2 లో..

# సెకన్ పాటు ఆగిపోయిన ఇంధన స్విచ్‌లు

ప్రమాదం వెనక ఎలాంటి కుట్రకోణం లేదు
పక్షి ఢీకొన్న ఆనవాళ్లు అసలే లేవు
ఎయిరిండియా ప్రమాదంపై 15పేజీల ప్రాథమిక నివేదిక



అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. 15 పేజీలతో ప్రాథమిక నివేదికను సమర్పించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంజిన్ ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు ఒక సెకను పాటు ఆగిపోయినట్లు ఏఏఐబీ నివేదికలో పేర్కొంది. ఈ సమయంలోనే పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు మరో పైలెట్‌ను ప్రశ్నించాడన్న ఏఏఐబీ తాను స్విచ్ ఆఫ్ చేయలేదని సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఆతర్వాత వారు మేడే కాల్ ఇచ్చారని వివరించింది. వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ అటు నుంచి ఎలాంటి స్పందన రాలేదని తెలిపింది. ఈలోపే విమానం కూలిపోయిందని ఏఏఐబీ నివేదికలో పేర్కొంది.

న్యూఢిల్లీ,జూలై12(సాక్ష్యం): అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది. 'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోందని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. విమానంపై దాడి జరిగినట్లు- చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది.

మిగతా 2 లో..

# వృత్తిని ప్రేమించాలి

- న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది
- చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి
- కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి
- న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఇదే ఛాన్స్
- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్




హైదరాబాద్,జూలై12(సాక్ష్యం): న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ-లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ..న్యాయవాదులు నిరంతరం తమను తాము

మిగతా 2 లో..

## ఆదాయంలో అధికభాగం వడ్డీల చెల్లింపులకు ఖర్చు

రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం
మౌలిక సదుపాయాల కల్పనపైనా దృష్టి
యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యం
ప్రధాని ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ మహేంద్రదేవ్‌తో భేటీలో సిఎం
సిజెఐ గవాయ్‌తో మర్యాదపూర్వక భేటీ



హైదరాబాద్,జులై 12(సాక్ష్యం): వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందని, రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాఖ్య విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించు కున్నప్పుడే..

మిగతా 2 లో..

# కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయాలు
వీటిని అభినందించలేకపోతున్న బీఆర్ఎస్
పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్,జూలై12(సాక్ష్యం): కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కీలకమైన ఈ నిర్ణయాలను అభినందించేందుకు కూడా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో

మిగతా 3 లో..

## ఓట్లు దండుకొనే ప్రయత్నం

బీసీలను మరోమారు మోసం చేస్తున్న రేవంత్
రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్‌లో ఉ ండగా ఆర్డినెన్స్ చెల్లదు
ఎన్నికలు త్వరగా ముగించాలనే ఆర్డినెన్స్ ప్రతిపాదన
బీజేపీ ఎంపి లక్ష్మణ్ విమర్శలు

న్యూఢిల్లీ,జూలై12(సాక్ష్యం): బీసీలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో తీర్మానం చేయడం

మిగతా 3 లో..

# ఎప్‌సెట్ మాక్ సీట్ అలాట్‌మెంట్ పూర్తి

15 వరకు ఆప్షన్లు మార్చుకునే చాన్స్

హైదరాబాద్,జూలై12(సాక్ష్యం): ఎప్‌సెట్ వెబ్ కౌన్సెలింగ్‌కు హాజరయ్యే వారు మీకు ఏ కాలేజీలో సీటు రాబోతున్నదో మీరు ముందే తెలుసుకోవచ్చు. సీటు నచ్చకపోతే



కావాలంటే వెబ్ ఆప్షన్లలో మార్పులు కూడా చేసుకోవచ్చు. సీటు రానివారు ఖాళీగా ఉన్న కాలేజీలో సీట్లను ఎంపికచేసుకోవచ్చు. శనివారం మాక్ సీట్ల కేటాయింపును అధికారులు పూర్తిచేశారు. మొత్తం 95,256 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకాగా, వీరిలో 94,059 మంది వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. 83,0 54 సీట్లుండగా, 77,154 సీట్లు నిండాయి. 5,900 సీట్లు ఖాళీగా ఉండటం గమనార్హం. 16,905 మంది వెబ్ ఆప్షన్లు ఎంపికచేసిన కాలేజీల్లో వారి ముందు ర్యాంకువారు సీట్లు దక్కించుకోవడంతో ఆయా విద్యార్థులు సీట్లు దక్కించుకోలేకపోయారు. 15లోపు వెబ్ ఆప్షన్లు మార్చుకోవచ్చని ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్ ఏ శ్రీదేవసేన తెలిపారు.

# 21 నుంచి నీట్-యూజీ కౌన్సెలింగ్

- జూలై 21నుండి మొదటి విడత కౌన్సెలింగ్
- ఎంసీసీ అధికారిక షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,జూలై12(సాక్ష్యం): నీట్-యూజీ 2025 కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు శనివారం మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) అధికారికంగా ఆలిండియా కోటా, రాష్ట్రస్థాయి కౌన్సెలింగ్ తేదీలను విడుదల చేసింది. నీట్ 2025లో అర్హత సాధించిన వారు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరింది. తొలుత అఖిల భారత కోటాకు కౌన్సెలింగ్ జరగనుంది. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్, ఆప్షన్ల ఎంపిక తర్వాత సీటు అలాట్‌మెంట్ జరిగాక ఫిజికల్‌గా రిపోర్టు చేయాలని ఎంసీసీ వెబ్‌సైట్‌లో పేర్కొంది. జూలై 21 నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొంది. గ ఇక తెలంగాణలో ఈ నెల 30 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమై అక్టోబరు 3నాటికి ముగియనుంది. ఇందుకు సంబంధించి ఆరోగ్య విశ్వవిద్యాలయం త్వరలోనే కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 4,090 ఎంబీబీఎస్

మిగతా 2 లో..

## కోట శ్రీనివాసరావు కన్నుమూత

హైదరాబాద్,జూలై12(సాక్ష్యం): టాలీవుడ్‌లో పెను విషాదం. ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు (83) కన్నుమూశారు. తెల్లవారుజాము 4 గంటలకు ఆయన హైదరాబాద్ లోని తన ఇంట్లో దివికేగారు. ఈ విషయం తెలిసి.. సినీ ప్రముఖులు విచారం వ్యక్తం చేస్తున్నారు.



# జనావాసాలకు దూరంగా.. నిర్మానుష్య ప్రాంతంలో..

- గోకర్ణ గుహలో రష్యన్ మహిళ
- ఇద్దరు పిల్లలతో నిర్భయంగా జీవిస్తున్న దీన స్థితి
- కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లాలో ఘటన



బెంగళూరు,జూలై12(సాక్ష్యం): హిందూ పురాణాల్లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన గోకర్ణ తీరంలోని ఓ గుహలో రహస్యంగా జీవిస్తున్న రష్యన్ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమెతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లాలో ఈ ఘటన కలకలం రేపింది.

మిగతా 3 లో..

# సంపాదకీయం

## ఉచిత పథకాలు ఎవడబ్బ సొమ్ము !

అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామన్న పాలకుల ధోరణి కారణంగా ..ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. ఉచిత పథకాలే అభివృద్ధి అన్నచందంగా పాలన సాగుతోంది. అభివృద్ధి పక్కకుపోయింది. కేవలం పందేరాలు కొనసాగుతున్నాయి. విద్య,వైద్యరంగాలను విస్మరించారు. మంచినీటి సరఫరా సరిగా జరగడం లేదు. రోడ్ల విస్తరణ కానరావడం లేదు. దోమల నిర్మూలన అటకెక్కింది. పారిశుద్ధ్యం పడకేసింది.గ్రామాల్లో ఆర్థిక కార్యకాలాపాలు సాగడం లేదు. ఈ క్రమంలో కొత్తకొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు చాటుకుంటున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేస్తున్నారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెడుతున్నారు. ఉచిత విద్యుత్, కిలో రూపాయికే సన్న బియ్యం, ఉచిత బస్సు, ఇంటింటికీ పెన్షన్లు వంటి పథకాల జోరు కొనసాగుతోంది. వీటికి తోడు కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇవన్నీ అమలు చేయడానికి అప్పులు చేయడం, వడ్డీలకు మళ్లీ అప్పులు చేయడం, వివిద రకాల్లో పన్నులు వడ్డించడం అలవాటయ్యింది. ఆదాయం పెచే శాఖలపై అదేపనిగా సమీక్షలు చేయడం చేస్తున్నారు. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయడం లేదు. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్నప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం ద్వారా తమను తాము గప్ప పాలకులుగా భావిస్తున్నారు. ఇప్పుడు ఖర్చు పెడుతున్న ప్రతిపైసా వీరి జేబులోంచి తీయడం లేదు. కనీసం ఒక్క రూపాయి కూడా ఇందులో కలపడంలేదు. రైతుభరోసా కావచ్చు...రుణమాఫీ కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రప్రజలే అని గుర్తించాలి. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఇలాంటి పథకాల వల్ల ఆర్థిక దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చే ప్రమాదం రాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర వల్లభులు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. జీతాలకు ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేస్తున్నామనుకుంటున్న కాంగ్రెస్, కూటమి పాలకులు కళ్లు తెరవాలి. పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ అధికారాన్ని గుప్పిట్లో ఉంచుకుని చేస్తున్న యత్నాలు విరమించుకోవాలి. ఉచిత పథకాలపై నెత్తీనోరు మొత్తుకుంటున్నా ఇద్దరు సిఎంలు వాటిని ఆపాలని ప్రయత్నించడం లేదు సరికదా అదేదో మహత్కార్యం చేసినట్లుగా ప్రకటనలు చేస్తున్నారు. ఇంకా ఆలస్యం చేయకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత పథకాలపై కత్తెర వేయాలి. డబ్బుల పంపిణీని ఆపాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగిస్తున్న ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతుల రుణ మాఫీలు, ఉచిత్ గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల కారణంగా తెలంగాన అప్పుల్లో కూరుకుపోయింది. వీటిగురించి గొప్పలు చెప్పడం మానుకోవాలి. పథకాలు ఎంతమంచివైనా అర్హులకు సాయం అందించడంలో తప్పు లేదు. కానీ దుబారా పథకాలను కొనసాగిస్తే ప్రజలు ఊరికే వచ్చిన వాటిని తింటారు. తరవాత తిట్టడానికి కూడా వెనకాడరు. విపక్షాలు కూడా ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టాలని కోరాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యతులు కాగలరు. రూపాయికి కిలో సన్న బియ్యం, ఉచిత విద్యుత్, రైతుభరోసా, ఉచిత బస్సు వంటి పథకాలు ఇలా ఒక్కోటి చెప్పుకుంటూ పోతే..ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్క గట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగుపడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరి పాలన అందించిన వారం అవుతాం. 78 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా ఇంకా పేదలు అంటూ పాలన చేయడం సరికాదు. ప్రజల కష్టాలను కొంతయినా తగ్గించగలిగే నిర్ణయాలు మాత్రమే కావాలి. ప్రజలకు నేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. బంగారు పళ్లెంలో అన్నం పెట్టాలని ఎవరూ కోరుకోవడం లేదు. అన్నం తినగలిగేలా, గౌరవంగా బతికేలా వారి జీవితాలకు అడ్డం పడకుండా నిర్ణయాలు తీసకుంటే అదే మేలు. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించకపోవడం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు.

# సెకన్ పాటు ఆగిపోయిన ఇంధన స్విచ్‌లు

మొదటిపేజీ తరువాయి..

జూన్ 12న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787–8 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 270 మంది మరణించారు. దుర్ఘటన జరిగి శనివారానికి సరిగ్గా నెల రోజులైంది. దీంతో ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాద ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు– మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది. ఈలోపే విమానం కూలిపోయిం దని పేర్కొంది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ తెలిపింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు నివేదికలో తెలిపింది. ప్రమాదానికి ముందు విమానం కేవలం 32 సెకన్ల పాటు గాల్లో ఉన్నట్లు– వెల్లడించింది. రన్‌వేకు కేవలం 0.9 నాటికల్ మైళ్ల దూరంలోని ఓ హాస్టల్ భవంతిపై విమానం కూలిపోయిందని నివేదిక వివరించింది. ఇంజిన్లు శక్తిని కోల్పోయిన తర్వాత ర్యామ్ ఎయిర్ టర్బైన్‌ను యాక్టివేట్ చేసినట్లు గుర్తించారు. ఇది యాక్టివేట్ అయినట్లు సీసీటీవీ దృశ్యాల్లో కన్పించిందని ఏఏఐబీ తమ నివేదికలో వెల్లడించింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదన్న ఏఏఐబీ, ఈలోపే విమానం కూలిపోయిందని వివరణ ఇచ్చింది. ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోల పరిశీలన పూర్తి చేసినట్లు చెప్పింది. విమానానికి సంబంధించి రెండు ఇంజిన్లను వెలికితీసినట్లు–, తదుపరి పరీక్షలకు కాంపోనెంట్స్‌ను గుర్తించామని పేర్కొంది.



ఇంజిన్లను భద్రపరిచినట్లు తెలిపింది. ప్రమాదానికి ముందు ఇంధనం, బరువు సైతం పరిమితుల్లోనే ఉన్నాయని, విమానంలో ప్రమాదకరమైన వస్తువులు ఏమీ లేవని తన నివేదికలో స్పష్టం చేసింది. విమానంలో ఇంధనం కూడా స్వచ్ఛంగానే ఉందని, కలుషితమైన ఆనవాళ్లు లేవని తెలిపింది.

# వృత్తిని ప్రేమించాలి

మొదటిపేజీ తరువాయి..

నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు.మెంటార్ షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ– తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.




## 21 నుంచి నీట్-యూజీ కౌన్సెలింగ్

మొదటిపేజీ తరువాయి..

సీట్లుండగా, ప్రైవేటులో 4,600 సీట్లున్నాయి. ఇక సెప్టెంబరు 1 నుంచి ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమవుతాయని ఎంసీసీ పేర్కొంది. కాగా దేశంలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లోని సీట్లలో 15 శాతం ఆలిండియా కోటాకు వెళ్తాయి. వాటికి తొలుత కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. ఈ కోటా కౌన్సెలింగ్‌లోనే దేశంలోన్ని అన్ని ఎయిమ్స్, డీమ్డ్ వర్సిటీలు, సెంట్రల్ యూనివర్సిటీలు, జిప్‌మర్‌లో ఉన్న యూజీ సీట్లను భర్తీ చేస్తారు. మొత్తం నాలుగు రౌండ్ల కౌన్సెలింగ్ ఉంటుంది. మూడు విడతల కౌన్సెలింగ్ నిర్వహించిన తర్వాత ఇంకా విద్యార్థులు చేరకుండా మిగిలిపోయిన సీట్లను నాల్గో విడత (స్ట్రే వెకెన్సీ) ద్వారా భర్తీ చేస్తారు.

## రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

నల్లగొండ,జులై 12(సాక్ష్యం): తెలంగాణలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. శనివారం నల్లగొండలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణలో 17 ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్‌లు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్‌కి వెళున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రాష్ట్రం వాహన సారథిలోకి ఎంట్రీ–అయిందని చెప్పారు. వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్ అన్నీ వాహన సారథిలో చూసుకోవచ్చని తెలిపారు. ఏఐ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇచ్చేలా చేస్తున్నామని అన్నారు. యాక్సిడెంట్‌లు చేస్తే లైసెన్స్‌లు వెంటనే రద్దు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆటోమేటిక్ –టె–స్టింగ్ స్టేషన్, స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకువచ్చామని నొక్కిచెప్పారు. డ్రైవింగ్ –ట్రైనింగ్ సెంటర్లు వస్తున్నాయని...అక్కడ –ట్రైనింగ్ తీసుకున్న తర్వాతనే లైసెన్స్‌లు వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో రూ.8 కోట్లతో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇది తెలంగాణలోనే రెండవ ఆ–ూ సెంటర్ అని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్‌లో కొట్లాడారని గుర్తుచేశారు. నిజాం కాలంలో మొదటి డిపో నార్కెట్‌పల్లి అని ఇప్పుడు 60 బస్సులు ఉన్నాయని.. ఇంకో 20 బస్సులు కావాలని సూచించారు.

## ఆదాయంలో అధికభాగం వడ్డీల చెల్లింపులకు ఖర్చు

మొదటిపేజీ తరువాయి..

అభివృద్ధి సాధ్యమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్.మహేంద్రదేవ్ శనివారం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్లే అంశాలపై చర్చించారు. హైదరాబాద్‌తో పాటు– రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించినట్లు సీఎం వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా సారించామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, మూడు రంగాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలియజేశారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపైన ఆందోళన వ్యక్తం చేశారు. అధికశాతం వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ఇలాంటి విధానం ద్వారానే, సమాఖ్య వ్యవస్థ బలోపేతమవుతుందని, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతోపాటు సేవల రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఉద్యోగులకు సముచితమైన అవకాశాలు కల్పిస్తేనే రాష్టానికి కంపెనీలు వస్తాయి. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్, ఆర్ఆర్ఆర్‌ను



ఔటర్‌తో అనుసంధానిస్తూ రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్ పర్యటనలో ఉన్న సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌ను సిఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి అభినందించారు.

## ఈయూ, మెక్సికోపైనా సుంకాలు


మొదటిపేజీ తరువాయి..

30 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం వాణిజ్య ఒప్పందాలలో సమతుల్యత సాధించేందుకు మరియు అమెరికా ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకున్న చర్యగా ట్రంప్ వెల్లడించారు. ఈ ప్రకటన శనివారం నాడు ఆయన తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో లేఖ రూపంలో విడుదల చేశారు. ట్రంప్ తన లేఖలో, మెక్సికో డ్రగ్ ట్రాఫికింగ్ నియంత్రణలో విఫలమైందని, ముఖ్యంగా ఫెంటానిల్ సంక్షోభానికి కారణమైన కార్టెల్స్‌ను అరికట్టడంలో నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అలాగే, యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య సంబంధాలు సమానత్వ ప్రాతిపదికన లేవని, దీర్ఘకాలంగా వాణిజ్య లోటు ఉందని, ఇయూ యొక్క సుంకాలు మరియు వాణిజ్య అడ్డంకులు దీనికి కారణమని పేర్కొన్నారు. తాజాగా తాను విధించిన సుంకాలు ఇప్పటికే ఉన్న స్టీల్ వంటి రంగాలకు సంబంధించిన లెవీలకు అదనం అని వివరించారు.అమెరికాతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్న ఈయూ, మెక్సికో దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు ఇస్తామని, ఒప్పందాలు కుదిరితే సుంకాల రేట్లు తగ్గే అవకాశం ఉందని ట్రంప్ సూచించారు. అయితే, ఈ దేశాలు ప్రతీకార సుంకాలు విధిస్తే మరింత ఎక్కువ సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. ఈయూ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ఈ సుంకాలు వాణిజ్య యుద్ధానికి దారితీస్తాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆగస్టు 1 లోపు ఒప్పందం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సుంకాలు అమెరికా వినియోగదారులు, వ్యాపారాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. గతంలో ట్రంప్ విధించిన సుంకాలు ఆర్థిక మార్కెట్లలో అలజడి సృష్టించాయి.

## నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

మొదటిపేజీ తరువాయి..

లష్కర్ బోనాల జాతర నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- పూర్తి చేశారు. ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిన మహంకాళి బోనాలు జరగనున్నాయి. ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. లక్షలాదిమంది భక్తులు తరలి వచ్చే అవకాశంతో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటోంది. ఆదివారం మహంకాళి బోనాలకు ఉదయం 4.10 బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయ ధర్మకర్త కుటుంబం నుంచి అమ్మవారికి తొలి బోనం సమర్పించనున్నారు. సోమవారం రోజు రంగం భవిష్యవాణితో పాటు- అమ్మవారి అంబారి ఊరేగింపు, ఆదివారంరాత్రి, సోమవారం రాత్రి అమ్మవారి ఫలహర బండ్ల ఊరేగింపు ఉంటుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే



భక్తుల కోసం 6 క్యూలైన్ లు ఏర్పాటు- చేశారు భక్తులు. బాట షోరూం నుంచి 2 , రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ నుంచి 2, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 2 క్యూలైన్లు ఉన్నాయి. క్యూ లైన్ లో 16 మీటర్లకు ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు- చేశారు. భారీ పోలీస్ బందోబస్తుతో పాటు 70 సీసీటీ-వి కెమెరాల నడుమ బోనాల జాతర జరగనుంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా, మొబైల్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి జోగినిలు, శివశక్తులకు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం కేటాయించారు. శివ శక్తులు, జోగినిల కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు సమయం కేటాయించారు.

## ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా బాసర అభివృద్ధి

మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్,జూలై 12(సాక్ష్యం): త్రిశక్తులు వెలసిన పవిత్ర బాసర పుణ్యక్షేత్రాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిర్మల్ జిల్లా బాసరలో శనివారం పర్యటించి.. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి, బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర చేరుకున్న మంత్రులకు త్రిబుల్ ఐటీ హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.అనంతరం బాసర శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులకు ఆలయ అధికారులు స్వాగతం పలికి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ పై టిటిడి ఆధ్వర్యంలో రూ.9.30 కోట్ల వ్యయంతో మరమ్మత్తులు, నిర్మించిన 100 గదుల ధార్మిక వసతి గృహాలను మంత్రులు కొండా సురేఖ, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సంయుక్తంగా ప్రారంభించారు. అలాగే రూ.3.48 కోట్లతో నిర్మించిన కార్యనిర్వాహణ అధికారి (ఈవో) కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. మీడియా సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.., బాసర పుణ్యక్షేత్రాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టామని, భక్తుల అవసరాలకు అనుగుణంగా మరుగుదొడ్లు, ఇతర వసతుల కోసం రూ.40 లక్షలు, అదనంగా రూ.1 కోటి మంజూరయ్యాయని పేర్కొన్నారు. వ్యాస మహర్షి తపస్సు చేసిన ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మికతతో పాటు పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు బాసరకు వస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని వివరించారు.ఈ యేడాది సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రానున్న కృష్ణ, గోదావరి పుష్కరాల కోసం పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు, భద్రతా ఏర్పాట్లకు నిధుల కేటాయింపుతో ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. త్వరలోనే ఆలయానికి రెగ్యులర్ ఈఓ ను, అవసరమైన సిబ్బందిని నియమించనున్నట్లు వెల్లడించారు. గోదావరి పుష్కర ఘాట్లలో ప్రమాదాలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. బాసర పుణ్యక్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతు భరోసా, సన్నబియ్యం, నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. విద్యా రంగంలో పురోగతికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10వేల ప్రభుత్వ ఉపాధ్యాయులని నియమించామని వెల్లడించారు. కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని, ఉద్యోగ భద్రత, మినిమమ్ వేజెస్ అందించేలా చర్యలు చేపడతామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు.విద్య, ఉపాధి, వైద్య రంగాలకు అధిక నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. బాసర ఆలయాన్ని ఆధునిక సౌకర్యాలతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## బోనాల చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత

కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట

హైదరాబాద్,జూలై 12(సాక్ష్యం): సికింద్రాబాద్‌లో బోనాల చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత చోటు- చేసుకుంది. ప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు.
ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట చోటు- చేసుకుంది. సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ముందే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పోటా పోటీ నినాదాలు చేశారు. చెక్కులు పంపిణీ చేస్తుండగా బీఆర్ఎస్ నేతలు స్టేజ్‌పై కరెంట్ కట్ చేశారు . బీఆర్ఎస్ నేతల తీరుపై వేం నరేందర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. తప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ప్రోటోకాల్ పేరుతో ఎమ్మెల్యే పద్మారావు వివాదం సృష్టిస్తున్నారంటూ డిప్యూటీ- మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పద్మారావు, కాంగ్రెస్ ఇంఛార్జ్ సంతోష్ అనుచరుల మధ్య వాగ్వాదం చోటు- చేసుకుంది.
పరస్పరం నినాదాలు చేసుకున్నారు. దీంతో సికింద్రాబాద్ కట్టమైసమ్మకు సంబంధించిన బోనాలు వేడుక చెక్కుల పంపిణీ వివాదాస్పదంగా మారింది. ప్రోటోకాల్ ప్రకారం అన్నీ జరిగాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ప్రోటోకాల్ కోసమే తప్ప ఎమ్మెల్యే అసలు తమకు అందుబాటు-లో ఉండటం లేదంటూ హస్తం నేతలు ఆందోళనకు దిగారు. తీవ్ర గందరగోళం నెలకొనడంతో వెంటనే పోలీసులు కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలను చెదరగొట్టారు.

## శ్రీశైలం దారిలో భారీగా ట్రాఫిక్ జామ్

12 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

హైదరాబాద్,జూలై 12(సాక్ష్యం):
వారాంతపు వరుస సెలవులు రావడం.. దానికి తోడు శ్రీశైలం డ్యాం గేట్లు- ఎత్తడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు, సందర్శకుల తాకిడి ఎక్కువైంది. దీంతో హైదరాబాద్, శ్రీశైలం రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు చీమల బారులు తీరినట్లుగా రోడ్డుపై నిలిచిపోయాయి. శనివారం శ్రీశైలం వెళ్లే దారిలో దోమలపెంట నుంచి సున్నిపెంట వరకు 12 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. 3 గంటలకు పైగా వాహనాలన్నీ రోడ్డుపై నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. నల్లమల అడవి మార్గంలో రోడ్డుపై కిలోమీటర్ల మేర వేల వాహనాలు నిలిచిపోవడంతో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలతో శ్రీశైలానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో గేట్లను ఎత్తడంతో డ్యాం సందర్శకులకు ఆకర్షణీయంగా కనువిందు చేస్తోంది. నల్లమల ప్రకృతి అందాలు, డ్యాంను చూడటంతో పాటు- శ్రీశైల ఆలయ దర్శనం కోసం భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వేల వాహనాలు రోడ్లపైన బారులు తీరాయి. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు మరింత సమయం పట్టనుందని పోలీసులు తెలిపారు. శ్రీశైలం జలాశయానికి ఇన్ ఎ÷-లో తగ్గడంతో శనివారం మూడు గేట్లను మూసేశారు అధికారులు. ప్రస్తుతం ఒక గేటు- ద్వారా 4,497 క్యూసెక్కుల నీరు నాగార్జున సాగర్ కు చేరుతోంది.
సుంకేసుల, జూరాల నుంచి 1,37,635 క్యూసెక్కుల ఇనో వస్తుంది. జూలై నెలలోని శ్రీశైలం జలాశయానికి వరద వచ్చి.. డ్యామ్ పూర్తి స్థాయిలో నిండింది.

## కుల సర్వే, బీసీలకు 42 శాతం

# రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. విపక్షాల తీరుపై విమర్శలు గుప్పించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చింది.
బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉంది. పదేళ్ల అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఏనాడూ దృష్టి పెట్టలేదు. మేం సాధించిన రిజర్వేషన్ల పెంపును.. కవిత తన విజయంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను మేము చేపట్టినప్పుడు కవిత జైలులో ఉన్నారు. తిహాడ్ జైలులో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం




ఎప్పుడు పోరాటం చేశారో చెప్పాలి. ఆమె మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది. కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా? అని ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా ఎందుకు మార్చారో భారత రాష్ట్ర సమితి నేతలు చెప్పాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. చర్చకు రాకుండా సీఎం రేవంత్‌రెడ్డిని ఎందుకు దూషిస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగాలని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. నీటిపారుదల శాఖ గురించి తాము మాట్లాడుతుంటే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## జనావాసాలకు దూరంగా.. నిర్మానుష్య ప్రాంతంలో..

మొదటిపేజీ తరువాయి..

విషపూరిత పాములు, క్రూర మృగాలకు నెలవైన గోకర్ణ అడవుల్లో రష్యన్ మహిళ ఎందుకు నివసిస్తోందనే ప్రశ్న అందరి మదిలో ఉదయించింది.ఆమె పేరు నీనా కుటినా అలియాస్





మోహి. వయసు 40 ఏళ్లు. ఆ రష్యన్ మహిళకు ఇద్దరు కుమార్తెలు. వారి పేర్లు ప్రేయ (6), అమా (4). నీనా కుటినా బిజినెస్ వీసాపై రష్యా నుంచి భారత్‌లోని గోవాకు వచ్చింది. ఆమె వీసా గడువు 2017 ఏప్రిల్ 17నే ముగిసింది. భారత్‌కు వచ్చాక ఇక్కడి ఆధ్యాత్మిక సంప్రదాయాలు, హిందూ మతం పట్ల ఆకర్షితురాలైంది.దీంతో భారత్‌లోనే స్థిరపడాలని నిర్ణయించుకుంది.
జనావాసాలకు దూరంగా నిర్మానుష్య ప్రాంతంలో జీవించాలని భావించింది. ఇందుకోసం కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లాలో ఉన్న గోకర్ణ పట్టణాన్ని ఎంచుకుంది. గత వారమే ఈ పట్టణం శివార్లలోని దట్టమైన అడవుల్లోకి వెళ్లింది. తన పిల్లలతో కలిసి ఒక గుహలో ఏకాంతంగా జీవించసాగింది.ఇటీవలే ఉత్తర కన్నడ జిల్లాలోని రామతీర్థ కొండ అటవీ ప్రాంతంలో కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈనేపథ్యంలో బుధవారం (జూలై 9న) సాయంత్రం 5 గంటల సమయంలో గోకర్ణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ ఎస్.ఆర్, ఆయన టీమ్ రామతీర్థ కొండ అటవీ ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తుండగా ఒక గుహ వెలుపల బట్టలు వేలాడుతూ కనిపించాయి. దీంతో ఆ గుహలో ఎవరైనా దాక్కొని ఉండొచ్చని పోలీసులు అనుమానించారు.
గుహను చుట్టుముట్టి, దానిలో తనిఖీలు నిర్వహించారు. లోపలికి వెళ్లి చూడగానే రష్యన్ మహిళ నీనా కుటినా, ఆమె ఇద్దరు పిల్లలు కనిపించారు. వారు గుహ నుంచి బయటికి వచ్చేందుకు నిరాకరించారు. దీంతో అది ప్రమాదకర ప్రాంతమని, విష సర్పాలు, క్రూర మృగాలకు వస్తావాని నచ్చజెప్పి వారిని పోలీసులు బయటికి తీసుకొచ్చారు.నీనా కుటినాను పోలీసులు విచారించగా గోకర్ణ పట్టణానికి ఎందుకు వచ్చిందో చెప్పింది. భారత్‌లోనే ఉంటానని తెల్చి చెప్పింది. పాస్‌పోర్ట్, వీసా వివరాలను చెప్పడానికి ఆమె నిరాకరించింది.
అనంతరం నీనా కుటినాను మహిళా పోలీసు సిబ్బంది రక్షణలో బంకికోడ్ల గ్రామంలో ఉన్న శంకర ప్రసాద్ ఫౌండేషన్‌కు చెందిన యోగరత్న సరస్వతి స్వామి ఆశ్రమానికి తరలించారు. అనంతరం మహిళా పోలీసు సిబ్బంది, యోగరత్న సరస్వతి స్వామి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు నీనా కుటినాకు నచ్చజెప్పారు. సురక్షితంగా రష్యాకు పంపుతామని తెలిపారు. దీంతో తన పాస్‌పోర్ట్, వీసాలు అడవిలోనే, గుహలోనో ఉంటాయని నీనా కుటినా చెప్పింది. ఆ వెంటనే పోలీసు టీమ్ వెళ్లి గుహను, పరిసర ప్రాంతాలను తనిఖీ చేయగా ఆమెకు చెందిన పాస్‌పోర్ట్, వీసా దొరికాయి. ఆమె వీసా గడువు 2017 ఏప్రిల్ 17నే ముగిసిందని పోలీసులు గుర్తించారు. ఈ సమాచారాన్ని వెంటనే బెంగళూరులోని ఫారినర్స్ రీజయనల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు అందించారు. నీనా కుటినా, ఆమె పిల్లలను రష్యాకు పంపించే ప్రక్రియను ఫారినర్స్ రీజయనల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ప్రారంభించింది. ఇందులో భాగంగా వచ్చే సోమవారం (జూలై 14న) ఆమెను బెంగళూరులోని ఎఫ్ఆర్ఆర్ఓ కార్యాలయంలో హాజరుపర్చనున్నారు. ప్రస్తుతం నీనా కుటినా, ఆమె ఇద్దరు పిల్లలు పోలీసు భద్రత నడుమ మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సౌకర్య కేంద్రంలో ఉన్నారు.

## ఓట్లు దండుకొనే ప్రయత్నం

మొదటిపేజీ తరువాయి..

అంటే బీసీలను మరోసారి మోసగించడమేనని విమర్శించారు. శనివారం ఢిల్లీలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలబెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన కనీస ప్రస్తావన ఎందుకు చేయలేదని నిలదీశారు. సెప్టెంబర్‌లోపు బీసీ రిజర్వేషన్లను తేల్చాలని తెలంగాణ హై కోర్టు ఆదేశించిందని.. కాబట్టే ఎన్నికలు త్వరగా నిర్వహించి మరోసారి బీసీలని మోసం చేయడానికే రేవంత్‌రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని విమర్శించారు. రాష్ట్రపతి దగ్గర 42శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తే.. ఆ బిల్లుకి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి కనీస ఇంగిత జ్ఞానం లేదని, బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయ అస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తోందని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి పూర్తి స్పష్టత ఆయా రాష్ట్రాలకు ఉందని నొక్కిచెప్పారు.



రిజర్వేషన్లను కల్పించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు- చేసి రాష్ట్రంలో ఏ కులానికి సంబంధించిన జనాభా ఎంత ఉందో లెక్కలు తేలిస్తే న్యాయస్థానాల్లో వాదన నిలబడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. కులాలకు సంబంధించిన జనాభా ప్రామాణిక గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టుల్లో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన బూర వెంకటేశం ఆధ్వర్యంలో కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగ్గా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలను వెంటనే విడుదల చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.
2021లో వికాస్ కిషన్‌రావు వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు పాటు- బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కేటాయించినప్పుడు 50 శాతానికి మించకూడదనే నిబంధనను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాటించిందా అని నిలదీశారు. బీఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్ల పేరుతో బీసీలను గతంలో వంచించాయని మండిపడ్డారు. ఇప్పుడు ఇదేవిధంగా రేవంత్‌రెడ్డి బీసీలను దగా చేసి ఓట్లు- దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# భూసేకరణను వేగవంతం చేయండి

హైదరాబాద్,జూలై 12(సాక్ష్యం):
గోదావరి జలాలను ఖమ్మం జిల్లాలోని సాగర్ ఆయకట్టుకు తరలించేందుకు శనివారం సీతారామ ప్రాజెక్టులో భాగంగా అశ్వాపురం మండలం కొత్తూరు వద్ద ఏర్పాటు-చేసిన ఎత్తిపోతల నుంచి ఒక మోటారు ఆన్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటపడి సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలను తరలించే పనులను పూర్తిచేశారు. ప్రస్తుతం గోదావరికి వరద ఉద్ధృతంగా వస్తోంది. మరో వైపు పాలేరు వద్ద అండర్ టన్నెల్ గత ఏడాది కూలిపోయింది.. దీంతో సాగర్ జలాలు ఖమ్మం జిల్లాలోని పంటపొలాలకు విడుదల చేయలేని పరిస్థితి నెలకొంది. మరో పదిరోజులు వరకు నీరు రాని పరిస్థితి. దీనివల్ల తల్లాడ, కల్లూరు మేజర్ల కింద పొలాలు ఎండిపోతున్నాయి.. దీనిని దృష్టిలో పెట్టుకొని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీతారామ ప్రాజెక్టు కింద కొత్తూరు వద్ద ఏర్పాటు- చేసిన మోటార్లలో ఒక దానిని శనివారం ఆన్ చేశారు. దీనివల్ల గోదావరి జలాలు ఏన్కూరు వద్ద సాగర్ కాలువలో ప్రవేశించి తల్లాడ, కల్లూరు మేజర్ల కింద ఉన్న సుమారు 30వేల ఎకరాల్లో ఉన్న వరిపంటను రక్షించేందుకు అవకాశం ఉంది. సీతారామ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోయినప్పటికీ అవకాశం ఉన్న మేరకు మోటార్లు బిగించి ఖమ్మం జిల్లా రైతును ఆదుకోవడంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి అభినందనీయమని రైతులు తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణ, సహాయ - పునరావాస పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సరైన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ అంశాలపై సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. చాలా కాలంగా భూసేకరణలో జాప్యం కారణంగా ప్రాజెక్టులు పూర్తికావడం లేదన్నారు. అంచనా వ్యయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని పరిష్కరించేందుకు భూ యజమానులు తదితరులతో సంప్రదింపులు జరపాలి. పరిహారం, పునరావాస ప్రక్రియను పారదర్శకంగా, సున్నితంగా నిర్వహించాల్సి ఉంటుం-దని. ఆలస్యం చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత పెరగడంతో పాటు- చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. తద్వారా పనులకు ఆటంకం కలుగుతుంది.జిల్లా స్థాయిలో సమన్వయం ఎంతో ముఖ్యమని.. పనుల పురోగతికి ఆటంకంగా మారిన సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రతి స్థాయిలోనూ పనులు సాఫీగా జరగాలని స్పష్టం చేశారు. జిల్లా వారీగా ప్రాజెక్టుల స్థితిగతులపై ఆరాతీసిన మంత్రి ఉత్తమ్.. ముఖ్యమైన సమస్యలను గుర్తించారు. వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు ప్రాజెక్టులు ఎంతో ముఖ్యమన్నారు. కరవు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించే కీలకమైన పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ ప్రాజెక్టుల పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి.
కాలువ లైనింగ్ మొదలు సొరంగాల వరకు ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఉత్తమ్ ఆదేశించారు.

### పంటలు ఎండిపోకుండా కాపడండి

హైదరాబాద్,జూలై 12(సాక్ష్యం): సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తి మేరకు సీతారామ ప్రాజెక్టు నుంచి నీటి విడుదలపై నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్లతో తుమ్మల మాట్లాడారు. నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల ఆలస్యమవుతోందని, సీతారామ ప్రాజెక్టు నుంచి విడుదల చేయాలని కోరారు.

**NAME CHANGE**
I, MANJU SAXENA ANTHATI MANJULA, W/o. ANTHATI SATHYANARAYANA, R/o. Plot No. 17, Flat No. 202, 2nd Floor, Srinivasam Apartments, Maruthi Nagar, Secunderabad. I submit that in my Aadhar Card my name was mentioned as MANJU SAXENA ANTHATI MANJULA and whereas in my PASSPORT my name was mentioned as ANTHATI MANJULA. I Submit that both names are one and the same belong to me.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది

### ఆర్డీవో శేఖర్ రెడ్డి
### ఎమ్మార్వో కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ

చౌటుప్పల్ జూలై 12( సాక్ష్యం )
భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూభారతి నీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని భూ భారతి సదస్సు దరఖాస్తులు పరిశీలిస్తూ సత్వర పరిష్కారానికి కృషి చేయాలనీ ఆర్డీఓ శేఖర్ రెడ్డి



తెలిపారు.చౌటుప్పల్ మండలం తహసీల్దారు కార్యాలయం ను శనివారం ఆర్డీఓ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా భూ భారతి అవగాహన సదస్సు లో వచ్చిన దరఖాస్తు లను ఆయాన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ భూ భారతి రెవిన్యూ సదస్సు లో మండలం ,మున్సిపాలిటీ కలిపి మొత్తం 691 అర్జీలు అందాయని,వాటిలో 8 పరిష్కారం అయ్యాయని,మరో 71 అర్జీలు పరిష్కారానికి సిద్ధంగా ఉన్నాయని , మి గిలిన 612 అర్జీలు రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు నోటీసులు అందజేసి క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి పరిష్కరించడం జరుగుతుందని ఆర్డీఓ శేఖర్ రెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహిసిల్దార్ పి. సిద్ధార్థ కుమార్,సీనియర్ అసిస్టెంట్ శ్రీ లక్ష్మి లతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా ఆందోళ్ మైసమ్మ బోనాల మహోత్సవం

చౌటుప్పల్ జూలై 12 (సాక్ష్యం ):
చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం శివారులోని శ్రీ శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ 20 వ బోనాల మహోత్సవం సందర్భంగా శనివారం ఆలయ కార్యనిర్వహణ అధికారి మోహన్ బాబు ,ఆలయ కమటి చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి ల చేతుల మీదుగా అమ్మవారికి పూజలు





ప్రారంభించారు.మొదటి రోజు పురస్కరించుకుని అఖండ దీపారాధన,పుట్ట మన్ను గణపతి పూజ,పుణ్యావాచనం,లలితా సహస్రనామార్చన ఆరగింపు, హారతి,మంత్రపుష్పం, అన్నదాన కార్యక్రమము, సప్తశతి హోమము ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బుర్ర స్వామి ,అత్తాపురం అంజిరెడ్డి, చిట్టెంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్ రెడ్డి, సోమ రాఘవేందర్ రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్, ఎల్లంకి రమేష్ చారి, శ్రీమతి సంఘం యాదమ్మ మల్లేష్, ఫకీరు గణేష్ రెడ్డి, చేపూరి మహేష్ ,ఈదుదల లింగస్వామి ,పబ్బు కిరణ్ గౌడ్, అర్చకులు శివప్రసాద్ శర్మ ,సిబ్బంది ఏ సత్తిరెడ్డి గ్రామ ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

కోదాడ జూలై 12 (సాక్ష్యం )
ఇటీవలి కాలంలో సూర్యా పేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు చే ఉపాధ్యక్షులు గా నియమించబడిన ఇమ్మడి



సతీష్ బాబు, చల్లా లక్ష్మీనరసయ్య, పత్తి నరేందర్ మరియు ఆర్యవైశ్య కోదాడ నియోజకవర్గ రాజకీయ విభాగ ఉపాధ్యక్షుడు గా నియమించబడిన బండారు శ్రీనివాసరావు లను శనివారం నాడు పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నయానగర్ లోని ఫౌండేషన్ గౌరవ సలహాదారు సేకు శ్రీనివాసరావు స్వగృహంలో, సేకు శ్రీనివాసరావు నలుగురిని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఎస్ రావు మాట్లాడుతూ బాధ్యతలు స్వీకరించిన వారు ఆర్య వైశ్య అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కోదాడ వర్తక సంఘం ఉపాధ్యక్షులు చల్లా విజయ శేఖర్, ఆర్యవైశ్య నాయకులు వెంపటి ప్రసాద్ లు పాల్గొన్నారు.

# ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు విక్రమరావు పేరిట స్మారక ట్రస్ట్

### -ఢిల్లీ సంతాప సభలో నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 12(సాక్ష్యం న్యూస్): ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షులు దివంగత కె.విక్రమరావు పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఐఎఫ్ డబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషనల్ క్లబ్ ఆఫ్ ఇండియా భవన్ లో దివంగత విక్రమరావు సంతాపసభ జరిగింది. ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన ఈ సంతాపసభలో విక్రమ రావు స్మారక ట్రస్ట్ ఏర్పాటు ప్రకటన చేశారు.అదేవిధంగా విక్రమరావు జీవిత విశేషాలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలతో కూడిన చిత్రాలు,విశిష్టతలతో కూడిన చరిత్ర పుస్తకాన్ని ముద్రించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన శ్రీ గోపాల్ మిశ్రా ప్రసంగిస్తూ... పాత్రికేయ ప్రియతమ నాయకుడు విక్రమ్ రావు మృతి పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ, భారతీయ జర్నలిజం నిజాయితీ గల సంప్రదాయాలను కాపాడుకోవడానికి పాత్రికేయులు విక్రమ్ రావు మార్గదర్శకత్వాన్ని అనుసరించాల్సిన అవసరం ఉ ందని అన్నారు. ప్రస్తుత మీడియా దృశ్యం మన ముందున్న ఒక విచిత్రమైన







పరిస్థితిని ప్రతిబింబిస్తుందని, భారతీయ వార్తాపత్రికల విశ్వసనీయత, బహుశా తన 40 సంవత్సరాలకు పైగా జర్నలిజంలో అత్యల్ప స్థాయిలో ఉందన్నారు. ఈ కంటెంట్ కనుమరుగై, గొప్ప విజయాల గురించి కల్పిత వార్తలతో భర్తీ చేయబడిందన్నారు. పాకిస్తాన్లోని విలువల్లేని వార్తా సంస్థలతో అబద్ధాలను వ్యాప్తి చేయడంలో ప్రైవేట్ ఎలక్ట్రానిక్ ఛానెల్ లు పోటీ పడుతున్నాయని, పాకిస్తాన్లో మీడియా యూనిఫాం కింద ఉ ందని, భారతదేశంలో అలా లేరని, మన మీడియా యజమానుల్లో ఎక్కువ శాతం స్వార్థపరులున్నారని అన్నారు. ఈ సంతాప సభలో ఐఎఫ్ డబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి విపిన్ దులియా, ఉపాధ్యక్షులు ఉపేంద్ర సింగ్ రాథోడ్, పి.పరమేశ్వర రావు, కార్యదర్శులు పులిపలుపుల ఆనందం, శాంత కుమారి, విశ్వదేవ్ రావు, కోశాధికారి రజత్ కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు ఎల్గొయి ప్రభాకర్,బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, బి.రాజశేఖర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కంతేటి రమాదేవి, మహ్మద్ రఫీ,వర్కింగ్ కమిటీ సభ్యులు హసీబ్ సిద్దిఖీ(యూపీ), బెనుధర్ పాండ,ఇందుకాంత్ దీక్షిత్ తదితరులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన నాయకులు పాల్గొని దివంగత విక్రమ రావుకు నివాళులర్పించారు.

# సెప్టెంబర్ లో జైపూర్ లో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

### -జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలి
### -ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ డిమాండ్

న్యూఢిల్లీ, జులై 12(సాక్ష్యం న్యూస్): దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న



ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ కౌన్సిల్ సమావేశాలు సెప్టెంబర్ రెండవ వారంలో రాజస్థాన్ లోని జైపూర్ లో నిర్వహించాలని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. మీడియా సంస్థల వివాదాలు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించింది. దేశవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ పై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు జాతీయ స్థాయిలో మీడియా కమీషన్ కు అధికారాలు కల్పించాలని సమావేశం కోరింది.శనివారం ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ లో జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు దివంగత కే. విక్రమ్ రావు మరణం కారణంగా ఐఎఫ్ డబ్ల్యూజే లో ఏర్పడిన అధ్యక్ష స్థానాన్నిభర్తీ చేయడానికి త్వరలో ఎన్నికల ప్రక్రియకు వెళ్లాలని వర్కింగ్ కమిటీ సమావేశం నిర్ణయించింది. యూనియన్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారిని నియమించి ఫెడరేషన్ నియమావళి ప్రకారం నూతన కార్యనిర్వాహక వర్గాన్ని వర్కింగ్ కమిటీని, జాతీయ కౌన్సిల్ సభ్యులను ఎన్నుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న మహిళలకు ఫెడరేషన్ లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కూడా సమావేశం అభిప్రాయపడింది. తన జీవితకాలంలో ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కే. విక్రమరావు చేసిన కృషిని సమావేశం కొనియాడింది. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలపై సమావేశంలో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ లు, జర్నలిస్టుల రక్షణ చట్టం,జాతీయ పెన్షన్ స్కీం తదితర అంశాలపై చర్చించారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉ పాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫెడరేషన్ ఉ పాధ్యక్షులు ఉపేంద్ర సింగ్ రాథోడ్, పి. పరమేశ్వర రావు, కార్యదర్శులు విశ్వదేవ్ రావు, పులిపలుపుల ఆనందం, శాంతకుమారి, కోశాధికారి రజత్ కే మిశ్రా,వర్కింగ్ కమిటీ సభ్యులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య, ఎల్గొయి ప్రభాకర్, సల్మాన్ ఖాన్, హసీబ్ సిద్దిఖీ, సుధీర్ మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఒక వరం

### జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. గౌరయపల్లి పెద్ది తిరుపతిరెడ్డి 60000/%-% , రసులాబాద్ ముశిని ప్రభాకర్ 60000/%-%, ఐనాపూర్ దేవరాయ రజిత 32500/%-%, తపస్ పల్లి రుద్రారం సిద్దులు 17,500/%-%





సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మహదేవుని శ్రీనివాస్ గారు, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, చైర్మన్ మెరుగు కృష్ణ, మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బొచ్చు ఎల్లయ్య యాదవ్, డైరెక్టర్ నరసింహులు గౌడ్ , మండల ఆర్గనైజర్ సెక్రెటరీ జంగాని రవి, వివిధ గ్రామల అధ్యక్షులు జనగాం శ్రీకాంత్, దండ్యాల నరసింహారెడ్డి, పుట్ట రమేష్, దేవరాయ రాజలింగం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన అల్వాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

అల్వాల్ సర్కిల్ జులై 12 (సాక్ష్యం న్యూస్)
లోక్ సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని బిసి సోదరులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసిన సందర్భంగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు అల్వాల్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు అల్వాల్ రాజీవ్ గాంధీ సర్కిల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లారం 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, అల్వాల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, నాగేశ్వర్, సిఎల్ యాదగిరి, మాజీ కౌన్సిలర్ సూర్య కిరణ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి సుదర్శన్ రెడ్డి, పి సుధాకర్ రెడ్డి, బి ఎన్ రమేష్ , కృష్ణ గౌడ్, సదానంద్, కే శ్రీనివాస్ గౌడ్, శంకర్, వెంకటేష్ లక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# నాఫ్స్కాబ్ డైరెక్టర్ గా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి నియామకం

సాక్ష్యం న్యూస్ హైదరాబాద్
గత ఏడాది కాలంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర( డిసిసిబి ) బ్యాంక్ చైర్మన్ గా పనిచేస్తున్న కుంభం శ్రీనివాస్ రెడ్డి నాఫ్స్కాబ్ ( నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ) డైరెక్టర్ గా నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం నాడు నాఫ్స్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ భీమా సుబ్రహ్మణ్యం ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రగతి బాటలో పయనింపజేసేలా డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్న నేపథ్యంలో ఆయనకు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం కల్పించారు. ఢిల్లీ కేంద్రంగా ఉండే నాఫ్స్కాబ్ కో-ఆపరేటివ్ బ్యాంకుల నుంచి రైతుల సంక్షేమం కోసం తీసుకునే నిర్ణయాలలో డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ సాయి డైరెక్టర్ గా ఇకనుంచి కీలక భూమిక పోషించనున్నారు. డిసిసిబి చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నుండి కుంభం శ్రీనివాస్ రెడ్డి పాలకవర్గ సభ్యులతో పాటు అధికారులు ఉ ద్యోగులతో సమన్వయం చేసుకుంటూ రైతుల సంక్షేమం కోసం అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొని నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ను 3 వేల కోట్ల టర్నోవర్ కు తీసుకువెళ్లారు. అదేవిధంగా ఇటీవల లండన్ లో జరిగిన అంతర్జాతీయ కో-ఆపరేటివ్ సదస్సులో నాలుగు రోజులపాటు రాష్ట్రం తరఫున పాల్గొన్నారు. ఆయా దేశాలలో కో-ఆపరేటివ్ బ్యాంకుల తరఫున జరుగుతున్న సంక్షేమ పథకాలను ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం కోసం ప్రణాళికలను రూపొందించారు.

**వినయ, విధేయతలే ఆయనకు వరం..**

మారుమూల ప్రాంతమైన మునుగోడు మండలం కల్వకుంట గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి ప్రతి ఒక్కరి తో వినయ, విధేయత ఉ ంటూ తన జీవన కొనసాగిస్తుంటాడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన ప్రభుత్వ పాఠశాలలకు కాలినడక నడిచి వెళ్లి విద్యను అభ్యసించి కొన్ని సంవత్సరాల పాటు జర్నలిస్టుగా పనిచేశాడు. ఆ పాత్రికేయ వృత్తి తన బంగారు భవిష్యత్తుకు బాటలు వేసింది. తనకు పరిచయమైన వారితో



స్నేహంగా ఉంటూ ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవసరమైన సహాయ సహకారాలను తీసుకునేవాడు. దాంతో ఓ స్థాయికి ఎదిగిన శ్రీనివాస్ రెడ్డి అందరి ఆత్మ బంధువు, మనసున్న మహారాజు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం చేసిన 2009లో శ్రీనివాస్ రెడ్డి రాజకీయాలకు వచ్చి రాజగోపాల్ రెడ్డికి నమ్మిన బంటుగా ఉంటూ ఆయన సూచనల ప్రకారం రాజకీయాలలో చురుగ్గా పాల్గొంటూ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే మునుగోడు పిఎసిఎస్ ఎన్నికలు జరిగినప్పుడు మొత్తం 13 డైరెక్టు స్థానాలకు 12 స్థానాలు తానే గెలిపించుకొని మునుగోడు పిఎసిఎస్ చైర్మన్ గా ఎన్నికయ్యాడు. అంతేకాకుండా అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఏకైక డిసిసిబి డైరెక్టర్గా కూడా ఎన్నికయ్యాడు. గత ఏడాది క్రితం ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గా ఎన్నికై రైతు సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలా ఆధారంగా ఆయనను జాతీయస్థాయిలో నాప్ స్కాబ్ డైరెక్టర్ గా నియమించడం పట్ల పాలకవర్గ డైరెక్టర్లతోపాటు, అధికారులు ఉ ద్యోగులు ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాఫ్స్కాబ్ డైరెక్టర్గా నూతనంగా నియమించబడిన కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనను నియమించిన మేనేజింగ్ డైరెక్టర్ బీమా సుబ్రహ్మణ్యం కు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఈ పదవితో ఉ మ్మడి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో జాతీయస్థాయిలో కో-ఆపరేటివ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఉత్తంకుమార్ రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.

## సమాజ సేవతోనే సంతృప్తి వస్తుంది శ్రీ గణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్


కంటోన్మెంట్ జూలై 12 (సాక్ష్యం న్యూస్)
శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో బోయిన్ పల్లి పెన్షన్ లైన్ లో ఇటీవల కంటి పరీక్షలు చేయించిన వారిలో అవసరమైన 153 మందికి ఈరోజు పెన్షన్ లైన్ లోని వాలీబాల్ గ్రౌండ్ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కుమారుడు, శ్రీగణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళ పంపిణీ చేపట్టడం జరిగింది. కళ్ళజోళ్ళ పంపిణీ అనంతరం ముకుల్ మాట్లాడుతూ సమాజ సేవతోనే




సంతృప్తి వస్తుందని, మా నాన్న చెప్పిన బాటలోనే పేద ప్రజలకు సహాయం చేయాలని నిర్ణయించుకున్నానని, మా నాన్న స్థాపించిన శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇటీవల మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి కంటి పరీక్షలు నిర్వహించామని, వారిలో అవసరమైన వారికి ఈరోజు కళ్ళజోళ్ళ పంపిణీ చేపట్టామని, కళ్ళ ఆపరేషన్ అవసరమైన వారికి కూడా ఇటీవల కొంతమందికి ఆపరేషన్ చేయించామని, మిగతా వారికి కూడా ఆపరేషన్ అవసరమైతే చేయించడానికి సిద్ధంగా ఉన్నామని, శ్రీగణేష్ ఫౌండేషన్ కు సహకరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులకు కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, మారుతి గౌడ్, బల్వంత్ రెడ్డి, బంగారు సదానంద్, గుడ్డు తదితరులు పాల్గొన్నారు.

## హరిజన బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

అల్వాల్, జులై 12 (సాక్ష్యం న్యూస్) :
అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి మేనేజర్ చారి, ఏఈ వరుణ్ లతో కలిసి అల్వాల్ డివిజన్



పరిధిలోని హరిజన బస్తీలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. నీటి బిల్లులు మాఫీ చేయాలి, ఓల్డ్ ఆల్వాల్ లోని అర్జున బస్తి గ్రామకంఠం స్థలంలో పూర్వీకుల కాలం నుండి నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలు లేకపోవడంతో సరైన ఆధారాలు లేకపోవడంతో ఇంటి కొరకు తీసుకున్న త్రాగునీరు కనెక్షన్ కు ఎక్కువ నీటి బిల్లులు వస్తుండడంతో సమస్యగా మారిందని పేద ప్రజలకు పెనుబారమై కట్టలేని పరిస్థితిలో ఉన్నారని, నీటి బిల్లులు మాఫీ చేయాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, కొత్తగా నీటి మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మీటర్లకు అయ్యే ఖర్చు లో తన వంతు ఆర్థిక సహాయం చేస్తానని తెలియజేశారు. వీధి దీపాలు, పెన్షన్ లు, మురుగునీటి సమస్య లను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, డోలి రమేష్, శ్రీధర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## వలకు చిక్కన భారీ చేప

మారమునగాల గ్రామ శివారులోని కృష్ణనదిలో జాలరి వెంకట్రాముడు వరద ఉన్నన్ని రోజులు చేపలు పడుతుంటాడు. యథావిధిగా శనివారం ఉదయం సైతం నది లో వల విసిరాడు. కొంత సమయం గడిచాక వలను వెనక్కి లాగేందుకు ప్రయత్నం చేశాడు. అయితే వల చాలా బరువుగా అనిపించడంతో ఇవాళ పెద్ద మొత్తంలో చేపలు పడి ఉంటాయని భావించాడు. ఇక కష్టం మీదనే వలను బయటకు లాగుతుండగా ఒక్కసారిగా అవాక్కయ్యాడు. భారీ చేప వలకు చిక్కడంతో వెంకట్రాముడు ఆశ్చర్యపోయాడు. వెంటనే మరింత బలంగా వలను బయటకు లాగాడు. మిగతా సాధారణంగా పడే చిన్న చిన్న చేపలతో పాటుగా ఓ భారీ చేప వలకు చిక్కింది. వెంటనే ఆ చేపను వల నుంచి బయటకు తీశాడు. వలలో పడిన చేప బొచ్చగా నిర్ధారించారు. ఇక భారీ చేప వలకు చిక్కడంతో మిగతా జాలర్లు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆసక్తిగా చేపను తిలకించారు. తూకం వేయగా 20కిలోల పైగానే బరువు ఉంది.

# సీఎం రేవంత్ రెడ్డి యే బిసి క్యాంపెనర్

**బిసి రిజర్వేషన్లు అడ్డుకునే పార్టీలకు పుట్టగతులుండవ్**
**కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ**
**మెదక్ అభివృద్ధి విషయంలో రాజీలేదు**

మెదక్ జిల్లా ప్రతినిధి(సాక్ష్యం న్యూస్), 12 జులై:
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి యే బిసి క్యాంపెనర్ అని,ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 42 శాతనికి పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి స్వీట్లు పంచుకొని సంబురాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని బిసిలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గొప్ప వరం 42శాతం రిజర్వేషన్లు అని వారు కొనియాడారు. బిసి రిజర్వేషన్లు అడ్డుకునే పార్టీలకు పుట్టగతులుండవని వారు హెచ్చరించారు.ఇప్పటివరకు చట్టసభల్లో మెట్లు ఎక్కని కులాల కోసమే బిసి రిజర్వేషన్లు పెంచుతున్నామన్నారు.ఇప్పటికే బిసి బిల్లు అమోధించి కేంద్రానికి పంపామని, దానికి ఆమోదం తెలిపి 9వ షెడ్యూల్ లో చేర్చాలని ప్రధానిని కొరామన్నారు.ఒకవేళ అందులో చేర్చడం ఆలస్యమయితే స్థానిక సంస్థల్లో పార్టీ పరంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.రిజర్వేషన్ ల అంశం పార్టీలకు అతీతమైందని,దీనిపై రాజకీయాలు చేయొద్దని వారు విజ్ఞప్తి చేశారు.బిసి రిజర్వేషన్ ల కోసం చిత్తశుద్ధితో పని చేస్తుంటే బిఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది.. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తు చేశారు. మెదక్ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీలేదని స్పష్టం చేశారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనపై, 18నెలల కాంగ్రెస్ పాలనపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు.పదేండ్ల లో భూ మాఫియా, ఇసుక మాఫియా, మట్టి మాఫియా లు మెదక్ లో రాజ్యమేళాయని వారు



విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ మెదక్ ను సర్వ నాశనం చేసిందని, ఒక్కొక్కటి చేసుకుంటూ మెదక్ ను అభివృద్ధి లో ముందుకు తీసుకెళు న్నామన్నారు. అభివృద్ధి కి అడ్డుపడితే సహించేదిలేదని వారు హెచ్చరించారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజేపీ లకు ప్రజలు తగిన బుద్ధిచెబుతారన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సుప్రభాతరావ్, రాజిరెడ్డి,శ్రీనివాస్ చౌదరి ప్రశాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి, మధుసూదన్ రావ్, గంట రాజు, ముత్యం గౌడ్,శంకర్, అశోక్, బొజ్జ పవన్, సాన సత్యనారాయణ, నాగరాజు, అక్బర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, బెండ రమేష్, లక్ష్మి నారాయణ గౌడ్, గోదల జ్యోతి, హరిత నర్సింగ్ రావ్, తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ తీర్మాణాన్ని స్వాగతిస్తున్నాం

బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్

హనుమకొండ జూలై 12 (సాక్ష్యం న్యూస్ ) :
ఇటీవల రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి బీసీలకు ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. క్యాబినేట్ నిర్ణయానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకాటి శ్రీహరి, ఇతర క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. హన్మకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ సంఘాల నేతలతో కలిసి వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని గత 18 నెలలుగా అనేక రూపాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని గల్లీ నుండి ఢిల్లీ వరకు నిర్వహించిన




పోరాట ఫలితమే ఈ 42 శాతం రిజర్వేషన్ల ప్రకటన, ఇది ముమ్మాటికి బీసీల విజయంగా భావిస్తున్నామన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం మొదటగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన చేపట్టాలని, ఆ తర్వాత బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశామని తమ డిమాండ్ ను గౌరవించి తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లును రాష్ట్ర గవర్నర్ ద్వారా గత ఏప్రిల్ 11వ తేదీన రాష్ట్రపతికి పంపించడం జరిగిందని, రాష్ట్రం ప్రభుత్వం పంపించిన బిల్లు జూలై 11 నాటికి మూడు నెలలు పూర్తయిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో కనీసం స్పందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు ముగించాలని కోర్టు తీర్పులు ఇంకొక వైపు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బీసీ బిల్లును కనీసం పరిగణలోకి తీసుకోకపోవడంతో ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం తనకున్నటువంటి సర్వ అధికారాలు ఉపయోగించి గత ప్రభుత్వం చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ప్రత్యేక పరిస్థితుల దృశ్య బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంచడానికి ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్ ద్వారా ఆమోదించుకొని బీసీ రిజర్వేషన్లు కచ్చితంగా 42 శాతం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ఇలాంటి సమయంలో రాజకీయ పార్టీలు బీసీల రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బీసీ రిజర్వేషన్లను రాజకీయంగా బలిపీఠం ఎక్కించకుండా బీసీ రిజర్వేషన్ల పెంపుకు అన్ని పార్టీలు సహకరించాలని వేణుగోపాల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లను ఆట కేక్కించాలని చూస్తే ఎవరిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని కొంతమంది కోవర్టుల ద్వారా లేనిపోని న్యాయపరమైన చికాకులు పెట్టి పబ్బం గడుపుకోవాలని, చూస్తే కచ్చితంగా వారికి తగిన బుద్ధి చెప్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.
బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అగ్రకుల సమాజం సంపూర్ణంగా మద్దతు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని, గత ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడానికి కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు 34 శాతం అమలు కాకుండా అడ్డుకున్నారని ఇప్పుడు కూడా అదే వైఖరితో వ్యవహరిస్తే బీసీలు కూడా అగ్రవర్ణాలకు కల్పిస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయించాలని రోడ్లపైకి రావలసి వస్తుందని రద్దు చేసే వరకు కచ్చితంగా సమరశీలమైన పోరాటాలు చేయాల్సి వస్తుందన్నారు. ఈసమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ డా. చిర్ర రాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసగాని అశోక్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, పంజల మధు గౌడ్, తెల్ల సుగుణ బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షురాలు మాదం పద్మజ దేవి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభరాణి, బీసీ మహిళా జిల్లా నాయకురాలు, తెల్ల సుగుణ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# వినాశనకర విధానాలతో ఆర్థిక సంక్షోభంలో రైతాంగం

ఏఐకేఎఫ్ రాష్ట్ర సదస్సులో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):
పాలకుల వినాశనకర విధానాలతో ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండిన పంటకు కనీస మద్దతు ధర రాక రైతాంగం



అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వ్యవసాయాన్ని వీడి ఇతర పనుల వైపు మల్లుతున్నారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రైతాంగ ఉద్యమాలు ఓంకార్ పాత్ర అనే అంశంపై రాష్ట్ర సదస్సు ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో రాష్ట్ర అధ్యక్షులు వసుకుల మట్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, ఏఐకేఎఫ్ జాతీయ నాయకులు వల్లపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఏఐకేఎస్, ఏఐయూకేఎస్, ఏఐకేఎంకేస్, తెలంగాణ రైతు సంఘం, ఏఐఏడబ్ల్యూఎఫ్ రాష్ట్ర బాధ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి పాయం చిన్న చంద్రన్న ప్రసాదన్న సోమిడి శ్రీనివాస్ గోనె కుమారస్వామి తదితరులు హాజరై ప్రసంగించారు. అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల విముక్తి త్యాగం చేశారని దున్నేవాడికే భూమి కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,67 వేల ఎకరాల



భూములను పేదలకు దక్కేలా కృషి చేశారన్నారు.
ఆదివాసి గిరిజనులకు ఒకటి ఆఫ్ 70, పిసా చట్టాలను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ ను తూచా తప్పకుండా అమలు చేయాలని పోడు రైతులందరికీ హక్కులు కల్పించాలని , తునికాకు గిట్టుబాటు రేట్లు ఇవ్వాలని అనేక నిర్బంధాలను తట్టుకొని భూస్వాములకు పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అనేక విజయాలు సాధించిన గొప్ప వ్యక్తిని నర్సంపేట నుంచి అసెంబ్లీకి శాసనసభ్యుడిగా ఐదు దఫాలుగా తిరుగులేని మెజారిటీతో ఎన్నికై మహానీయుడన్నారు. చట్టసభలను కష్టజీవుల గొంతుకను ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగించిన ఏకైక ప్రశ్నించే గొంతుకాగా అసెంబ్లీ టైగర్ గా నిలిచాడన్నారు.
ఆయన త్యాగాలు ఆదర్శాల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను విధానాలను నిరసిస్తూ పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని పోడు భూములకు అటవీ హక్కులను సాధించుకునేందుకు మార్కెట్ దోపిడిని నివారించేందుకు రాజకీయాలకతీతంగా రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య రాష్ట్ర నాయకులు కుసుంబ బాబురావు ప్రజా సంఘాల రాష్ట్ర కార్యదర్శులు వ%శీ%గళ రాధసుధ కన్నం వెంకన్న తుకారా%శీ% నాయక్ కర్ర రాజిరెడ్డి గడ్డం నాగార్జున మంద రవి నీల రవీందర్ నాగేల్లి కొమురయ్య మాస్ సావిత్రి మహమ్మద్ రాజా సాహెబ్ సుంచు జగదీశ్వర్ చిర్ర సూరి వక్కల కిషన్ లతోపాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# టిటిడిలో అన్యమతస్థులు ఉన్నమాట నిజమే

**వీరిపై విచారణ కొనసాగుతోందన్న ఆనం**

**నిరుద్యోగ అర్చకస్వాములకు 3వేల నిరుద్యోగ భృతి**

**టిటిడి ఇవోతో సమావేశమైన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

తిరుమల,జులై 12(సాక్ష్యం): టీటీడీలో అన్యమతస్థులు ఉండేది వాస్తవమని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్థులు ఉన్నారన్న కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై విచారణ కొనసాగుతోందన్నారు. అయితే ఎవరున్నా వారిని తొలగిస్తామని అన్నారు. రాష్ట్రంలో అర్చక నిరుద్యోగులుగా ఉన్న అర్చక స్వాములకు భృతి ఇవ్వాలని మేనిఫెస్టోలో ఉందని దేవాదాయశాఖ మంత్రి అన్నారు. ఆ మేరకు రాష్ట్రంలో 590 మంది వేద పండితులు నిరుద్యోగులుగా ఉన్నారని.. వారికి 3 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రంలోని పునర్నిర్మాణంలో



ఉన్న ఆలయాలకు రూ.147 కోట్లు విడుదల కాకుండా నిలిచిపోయాయన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా మరో రూ.11 కోట్ల నిధులు మిగతా ఆలయాలకు రావాల్సి ఉందని తెలిపారు. వీటన్నింటిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని బోర్డు, అధికారులు చెప్పారని మంత్రి వెల్లడించారు. తిరుమలలో టీటీడీ, దేవాదాయశాఖ సంయుక్త సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష చేశామన్నారు. గతంలో సీఎం చంద్రబాబు దగ్గర జరిగిన సమావేశంలో ఆలయాలకు సంబంధించిన కొన్ని సమస్యలు ముందుకు వచ్చాయని.. వాటిని చర్చించుకొని రండి అని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. దేవాదాయ చట్టం ప్రకారం 9 శాతం కామన్ గుడ్ ఫండ్ టీటీడీ నుంచి తీసుకోవాల్సిన నిబంధనలు ఉన్నాయని చెప్పారు. గతంలో 5 శాతం ఉన్న దానిని 9 శాతానికి పెంచామని తెలిపారు. విజయవాడ దుర్గ గుడికి వెళ్లేందుకు మరో రోడ్డు మార్గం వేసేందుకు టీటీడీ సహకారం కావాలని కోరారు. టీటీడీ



కాలేజీ, పాఠశాలల్లో ఉన్న 192 పోస్టులను ఒప్పంద లెక్చరర్‌లతో భర్తీ చేసేందుకు చర్చించినట్లు- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తొలి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీటీడీ ఈవో, అదనపు ఈవో, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల విడుదల, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న ఆలయాల వివరాలు, ఆలయాల పునరుద్ధరణ మరియు పరిరక్షణ, వాటి పురోగతి తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.

## హత్యకేసులో జనసేన నేత

### శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ వినుత సస్పెన్షన్

శ్రీకాళహస్తి,జులై 12(సాక్ష్యం): జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వినుతనుఆ పార్టీ అధిష్టానం బహిష్కరించింది. ఈ మేరకు మీడియాకు జనసేన అధిష్టానం శనివారం లేఖ విడుదల చేసింది. వినుత వ్యవహార శైలి జనసేన విధి విధానాలకి భిన్నంగా ఉండటంతో ఆమెని గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకి దూరంగా ఉంచినట్లు- జనసేన హై కమాండ్ తెలిపింది. ఆమెపై చెన్నైలో జరిగిన ఓ హత్య కేసు ఆరోపణలు పార్టీ దృష్టికి వచ్చాయని గుర్తుచేసింది. ఈ క్రమంలో వినుత కోటను పార్టీ నుంచి బహిష్కరించామని జనసేన హై కమాండ్ ప్రకటించింది. కోట వినుత డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు(24) చైన్నైలో దారుణ హత్యకి గురయ్యాడు. చెన్నై మిట్ రెడ్ హిల్స్ పరిసర ప్రాంతాల్లో రాయుడు మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు పరిశీలించారు. వినుత డ్రైవర్ రాయుడు కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందజేశారు. సంఘటనా స్థలానికి రాయుడు నానమ్మ వచ్చింది. ఆమెని పోలీసులు విచారణ చేశారు. మూడు నెలలుగా రాయుడుకు వినుత కుటుంబ సభ్యులతో విభేదాలు ఉన్నాయని తెలిపింది. రాయుడు మృతికి వినుత కుటుంబ సభ్యులే కారణమని అనుమానం వ్యక్తం చేశారు. రాయుడు నానమ్మ ఫిర్యాదు మేరకు వినుత, ఆమె భర్త కోట చంద్రబాబు, వినుత తండ్రి భాస్కర్‌లని చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు పోలీసులు ఈ కేసుని ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు.ఈ క్మంలో జనసన ఆమెను పార్టీనుంచి సస్పెండ్ చేసింది.

## ఎపిలో ప్రాథమిక హక్కులకు భంగం

### అణచివేత చర్యలపై జగన్ ఆగ్రహం

అమరావతి,జులై 12(సాక్ష్యం): ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకుని, సమాధానం నుంచి కోరుకునే అవకాశం ఉండాలని మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఎపిలో ప్రజాస్వామ్య ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. ఎపిలో జరుగుతున్న అణచివేతలపై జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రశ్నించే గొంతులను నులిమేస్తున్నారంటూ జగన్ ట్వీట్ చేశారు. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు నిరంకుశ పాలనలో అడ్డగోలుగా అణచివేయపడుతోందని, పోలీసులతో అధికార దుర్వినియోగం చేయిస్తూ, అసమ్మతి గళాలను నులిమేస్తున్నారని మండిపడ్డారు. గుంటూరు మిర్చియార్డులో.. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్తే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్టు చేశారని, పల్నాడులో పోలీస్ వేధింపులకు ఆత్మహత్య చేసుకున్నఎమ్మెల్యే నాగమల్లేశ్వరరావు కుటు-ంబాన్ని పరామర్శించడానికి వెళ్తే 5 కేసులు 131 మందికి నోటీ-సులు జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారని, బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్తే ఇష్టం వచ్చినట్టు-గా వైఎస్ఆర్ సిపి కేడర్ ను అక్రమంగా ఇరికిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాన్ని బెదిరించి, అణచివేయాలని చూస్తోందని, ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవటం సరికాదు అని జగన్ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు.

## సిట్ విచారణకు విజయసాయి డుమ్మా

### మరోమారు హాజరవుతానంటూ సమాచారం

అమరావతి,జూలై12(సాక్ష్యం): మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి శనివారం సిట్ విచారణకు హాజరుకాలేదు. అయితే తాను విచారణకు రాలేనని సిట్ అధికారులకు ముందే సమాచారం ఇచ్చారు. తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండటం వలన రాలేకపోతున్నట్లు- విజయసాయి సమాచారం పంపారు. తాను రేపో మాపో విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఒకసారి సిట్ ముందు విజయసాయి విచారణకు హాజరయ్యారు. అయితే ఈరోజు సిట్ ముందుకు విజయసాయి రావాల్సి ఉండగా.. అంతుముందే సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనే విధంగా భగవద్గీతకు సంబంధించి ఓ శ్లోకాన్ని ఆయన పోస్టు చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయిని తొలిసారి సిట్ అధికారులు ప్రశ్నించారు. గత విచారణలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను మాజీ ఎంపీ వెల్లడించారు. ఈ క్రమంలో ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం జైలులో ఉన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై ప్రకాశ్ రాజు అక్కసు

### మండిపడ్డ జనేసన నాయకులు

అమరావతి,జులై 12(సాక్ష్యం): హిందీ నేర్చుకోవాలన్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పై నటుడు ప్రకాష్ రాజ్ మరోసారి విరుచుకుపడ్డారు జస్ట్ ఆస్కింగ్ ద్వారా ఈ స్థాయిలో అమ్మకమా అంటూ పవన్ పై మరో మారు విమర్శలు గుప్పించారు. అయితే ప్రకాశ్రాజ్‌పై జనసేన కూడా విరుచుకు పడింది. హిందీ గురించే కాదు ఇతర భాషల గురించి మాట్లాడే అర్హత ప్రకాశ్రాజ్‌కు లేదని విమర్శించారు. అలా అయితే పలు భాషా సినిమాల్లో ఎందుకు నటిస్తున్నారని మండిపడ్డారు. ప్రకాష్ రాజ్.. ఆయనపై గత కొంత కాలం నుంచి తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. ఇలా కూడా అమ్ముడవుతారా? అంటూ ఘాటైన విమర్శలు చేస్తున్నారు.

## రెండు లారీలు ఢీకొనడంతో ఇరుక్కుపోయిన డ్రైవర్

విజయనగరం,జులై 12(సాక్ష్యం): జాతీయ రహదారి 46పై శనివారం ఉదయం రెండు లారీలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఒక లారీలో ఉన్న డ్రైవర్ నాయుడు క్యాబిన్ సీట్లో ఇరుక్కుపోయాడు. స్థానికులు డ్రైవర్‌ను బయటకు తీయాలని ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో అగ్నిమాపక స్టేషన్‌కి సమాచారం అందజేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీసి 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఐఐఎం విద్యార్థినిపై అత్యాచరాం

కోల్‌కతా,జులై 12(సాక్ష్యం): పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. రోజుకో ఘటన వెలుగులోకి వస్తుంది. కోల్‌కతాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంట్ చదువుతున్న విద్యార్థినిపై మరో విద్యార్థి అత్యాచారం చేశాడు. ఓ విద్యార్థిని మానసికంగా కృంగిపోవడంతో ఆమె స్నేహితుడు కౌన్సిలింగ్ ఇస్తానని రమ్మని కబురు పంపాడు. విద్యార్థిని బాయ్స్ హాస్టల్‌కు వెళ్లిన తరువాత మత్తు మందు కలిపిన కూల్ డ్రింక్ ఆమెకు స్నేహితుడు ఇచ్చాడు. ఆమె స్పృహ కోల్పోయిన తరువాత ఆమెపై అతడు అత్యాచారం చేశారు. ఆమెకు స్పృహ వచ్చిన తరువాత తనపై అఘాయిత్యం జరిగిందని తెలుసుకొని అతడిని ప్రశ్నించింది. ఈ విషయం బయట చెబితే చంపేస్తానని బెదిరించాడు. వెంటనే ఆమె స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కోల్‌కతాలోని ఓ జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. నెల రోజుల క్రితం న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిన విషయం విదితమే.

## అహంకారం తగ్గని వైకాపా నేతలు

### పేర్నినాని వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
### మండిపడ్డ ఏపీఎస్ ఆర్టీసీ కొనకళ్ల నారాయణ

అమరావతి,జులై 12(సాక్ష్యం): గత ఎన్నికల ఫలితాల్లో జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ, అవినీతి పరిపాలనకు ప్రజలు గుణపాఠం చెప్పి.. ప్రతిపక్ష హోదా దక్కకుండా చేసినా వైకాపా నేతలకు బుద్ధి రాలేదని ఏపీఎస్ ఆర్టీసీ కొనకళ్ల నారాయణ అన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తరువాత కనీవినీ ఎరుగని రీతిలో కూటమి ప్రభుత్వం అత్యంత అధిక మెజార్టీతో అధికారాన్ని ఇచ్చారు. మీరు ఓడిపోయిన అవమానంతో, అసూయతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తూన్నారు. రప్పా.. రప్పా.. చీకట్లో కన్ను కొడితే పని అయిపోవాలి.. తలలు లేచిపోవాలి.. అని పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతం.. అని ప్రశ్నించారు. మాజీ మంత్రిగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న పేర్ని నాని ప్రజాస్వామ్యన్ని రక్షించేవిధంగా మాట్లాడాలి. కానీ, హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడటం దారుణం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుంది.. సీఎం చంద్రబాబు సారధ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో హింసను ఎట్టిపరిస్థితుల్లో ప్రొత్సహించరు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తు.. అవినీతి మయంగా, ఆరాచకంగా మార్చారు. గతంలో టీడీపీ నాయకులను, కార్యకర్తలపై దాడులు చేసి, హత్యలు చేశారు. అది మీ సంస్కృతి.. ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పారు. పేర్ని నాని మీద బందరులో ఎన్ని అభియోగాలు ఉన్నాయి.. ఎన్ని నేరాలు చేశావ్.. గోడౌన్ లో రేషన్ బియ్యం ఎక్కడికి పోయాయి. రంగనాయకుల గుడి 10 ఎకరాల స్థలానికి ఏమి సమాధానం చెప్తావ్.. బీచ్ పక్కన ఉన్న గుడిసెలను



తగలబెట్టారు.. దానికి ఏమి సమాధానం చెప్తావ్.. దమ్ము ఉంటే అక్కడికి వెళ్లి మాట్లాడాలని అన్నారు. పేర్ని నాని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తమ్మిన వారి సత్రానికి చెందిన 1000 గజాల స్థలాన్ని అక్రమించుకున్నారు. పేర్ని నాని తండ్రి పేర్ని విష్ణుమూర్తి ఎనాడూ కూడా హింసను ప్రోత్సహించే విధంగా మాట్లాడలేదు. కానీ, నీ ప్రవర్తన ధోరణీ మీ నాయకుడు మెచ్చుకునే విధంగా ఉంది. హింసను ప్రోత్సాహించి.. పరుష పదజాలంతో వేరే పార్టీ వారిని తిడితే మీ నాయకుడికి ఆనందం.. జగన్ రెడ్డి ఓదార్పు యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్కడ ఏ విధమైన అవంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తే.. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం యువనాయకులు నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తే అడుగు అడుగునా ఆటంకాలు సృష్టించారు. మేము అధికారంలోకి వస్తే గతంలో కంటే మంచి పాలన సాగిమని చెప్పలే కానీ, బెదిరింపులు మాటలతో ప్రజలను భయభ్రాంతులను గురి చేయడం వల్ల వచ్చే లాభం ఏమి ఉండదని అన్నారు.

## తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్ర

- **వేయిమంది అన్యమతస్థులు ఉన్నారనడం దారుణం**
- **టిటిడిపై బండి సంజయ్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం**
- **వైకాపా నేత, మాజీ టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి**

తిరుపతి,జులై 12(సాక్ష్యం): టీటీడీలో వెయ్యి మంది అన్యమత ఉద్యోగులు ఉన్నారంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వైకాపా నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుబట్టారు. వెయ్యిమంది అన్యమతస్థులు ఉన్నారని అనడం శుద్ధ అబద్ధమని అన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యల వెనుక తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. టిటిడి లెక్కల ప్రకారమే 20 మంది ఉన్నారని తెలిపారు.శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో ఉన్న వెయ్యి మంది అన్యమత ఉద్యోగస్తులను తొలగించాలని బండి సంజయ్ హెచ్చరించారని.. పూర్వ అధ్యక్షుడిగా బండి సంజయ్ వ్యాఖ్యలను తాను ఆక్షేపిస్తున్నట్లు తెలిపారు. బండి సంజయ్



కామెంట్స్ శ్రీవారి ఆలయంపై దాడిలా ఉందని మండిపడ్డారు. దర్శనానికి వచ్చి దర్శనం చేసుకుని పోకుండా.. ఇంత పెద్ద బండ టీటీడీపై వేయటం సబబుగా లేదన్నారు. టీటీడీలో 22 మంది అన్యమత ఉద్యోగులను గుర్తించామని ఆరు నెలల క్రితం టీటీడీ బోర్డు ప్రకటించిందని.. కానీ ఇప్పుడు బండి సంజయ్ మాత్రం వెయ్యి మందికి పైగా ఉన్నారని చెబుతున్నారని భూమన అన్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన వద్ద ఆధారాలు ఉంటే తెలపాలని భూమన సవాల్ చేశారు. దాదాపు 20 శాతం మంది అన్యమత ఉద్యోగులు టీటీడీలో ఉన్నట్లు బండి సంజయ్ వ్యాఖ్యల సారాంశమని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం బండి సంజయ్ వ్యాఖ్యలను సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. బండి సంజయ్ హెచ్చరిక చేసి 24 గంటలు అయ్యిందని.. ఇప్పటి దాకా టీ-టీ-డీ చైర్మన్, ఈఓ, ప్రభుత్వం, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ కానీ దీన్ని ఖండించలేదన్నారు. వీరంతా బండి సంజయ్‌కి లొంగిపోయారా? ఆయన చెప్పింది నిజమని సమర్థిస్తున్నారా అని నిలదీశారు. కేంద్ర మంత్రి ఆరోపణలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. పాలక మండలిని, టీటీడీ ఉద్యోగులను తీవ్రంగా అవమాన పరిచేలా బండి సంజయ్ వ్యాఖ్యలు ఉన్నాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రప్పా రప్పా నరుకుతాననడం కాదు

### కనుసైగలతోనే పని అయిపోయావాల్సందే
### మాజీమంత్రి పేర్ని నాని వ్యాఖ్యల దుమారం
### కృష్ణా జిల్లా అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు

గుడివాడ,జులై 12(సాక్ష్యం): రప్పా రప్పా అని నరుకుతామని అరవడం కాదని, కనుసైగతోనే పని అయి పోవాలంటూ వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. కృష్ణాజిల్లాలో వైకాపా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మనం అధికారంలోకి వచ్చాక.. ఇప్పుడు తప్పులు చేసిన వాళ్లను నరికేద్దామంటూ కార్యకర్తల్ని రెచ్చగొట్టారు. కూటమి నేతలు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుంటామంటూ పరోక్షంగా హెచ్చరించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి పేర్ని నానిపై కృష్ణా జిల్లా అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో జరిగిన వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో రప్పా రప్పా అనటం కాదు చేసి చూపించండి.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పేర్ని నాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ టీ-డీపీ రాష్ట్ర నేత కనపర్తి శ్రీనివాసరావు.. అవనిగడ్డ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ బియ్యం దొంగ పేర్ని నాని.. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. మరోవైపు పేర్ని నాని వ్యాఖ్యలపై అవనిగడ్డ నియోజకవర్గ టీ-డీపీ, జనసేన పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో నిర్వహించిన బాబు ష్యూరిటీ- మోసం కార్యక్రమాల్లో మాజీ మంత్రి పేర్ని నాని (ఊ÷ృ ఃషుస ।స కశ) వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'లోకేష్ రెడ్ బుక్ అంటే.. మీరు రప్పా రప్పా అంటు-న్నారు.. ఏదైనా చేయాలంటే చీకట్లో కన్నుకొడితే అయిపోవాలే తప్ప.. రప్పా రప్పా అని అనటం కాదు.. అంటూ కార్యకర్తలకు సూచించారు.

## ప్రాథమిక నివేదికపై ఇప్పడే నిర్ణయం తగదు

### తుది నివేదిక వచ్చిన తరువాతనే పూర్తి అవగాహన
### మీడియాతో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు

విశాఖపట్టణం,జూలై12(సాక్ష్యం): అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు-, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దామని తెలిపారు. గత నెలలో జరిగిన అహ్మదాబాద్-లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నివేదిక ప్రాథమిక నివేదికను వెల్లడించింది. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం స్పందించారు. దీనిపై మనం ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. మనకు ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు-, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్ధామని విలేకరులతో అన్నారు.

## వైసిపి నేతల హింసారాజకీయ ప్రవృత్తి

**పేర్నినాని వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం**
**ఎమ్మెల్యే బోడె ప్రసాద్ విమర్శలు**

అమరావతి,జులై 12(సాక్ష్యం): ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేందుకు వైసీపీ శ్రేణులు కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ విమర్శలు గుప్పించారు.'చీకట్లో కన్ను కొడితే.. తలలు నరికేయండి' అని కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షులు పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తీవ్రంగా మండిపడ్డారు. చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం చేసి ప్రజల మన్ననలు పొందాలని పదేపదే చెప్తూ ఉంటారన్నారు. కానీ వైసీపీ వారు మాత్రం హత్యలు చేయండి.. తలలు నరకండని చెప్తున్నారంటే వారి పార్టీ ఆలోచనలు, నాయకుల మానసిక పరిస్థితి ఏ రకంగా ఉందో అర్థమవుతుందన్నారు. హింస, విధ్వంసం వైసీపీ పాలసీ అని పేర్నినాని వ్యాఖ్యల ద్వారా మరోసారి స్పష్టమైందని ఎమ్మెల్యే విమర్శించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రజాప్రతినిధులు చేసే ప్రతీ పనిని ప్రజలు నిశితంగా గమనిస్తారన్నారు. తప్పు జరిగితే క్షమించను అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదేపదే చెబుతున్నారని గుర్తు చేసిన ఎమ్మెల్యే.. వైసీపీ నేతలు మాత్రం విధ్వంసమే పరమావధిగా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. రెంటపాళ్లలో వైసీపీ కార్యకర్త రప్పా.. రప్పా.. అని ప్లకార్డు పట్టుకుంటే.. మీడియా సమక్షంలో దానిని సమర్థించారంటే జగన్ రెడ్డి మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతోందని ఎద్దేవా చేశారు. ఒక పార్టీ అధ్యక్షుడిగా, మాజీ సీఎంగా ప్రజాప్రతినిధులకు ఇచ్చే స్ఫూర్తి ఇదేనా అని జగన్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. రప్పా.. రప్పా.. నరికేస్తాం.. అనేది వైసీపీ తీసుకువచ్చిన రాజారెడ్డి రాజ్యాంగమని విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం, అక్రమ మైనింగ్, భూ దందా, అవినీతి సొమ్ముతో పేర్ని నాని విర్రవీగి వ్యవహరిస్తున్నారని.. ఎన్నికల ఫలితాలను గుర్తు చేసుకోవాలని హితవుపలికారు. గత ప్రభుత్వ పాలనలో బీచ్ రోడ్డులో పూరి గుడిసెలకు నిప్పు పెట్టడం, ప్రజా రక్షణ కోసం పని చేసే పోలీస్ స్టేషన్‌పై దాడి చేయడం అనేది నిజమా..? కాదా..? అని ప్రశ్నించారు. 'రప్పా.. రప్పా అని టీ-వీల ముందు కాదు.. మచిలీపట్నంలో నువ్వు అక్రమించిన వెయ్యి గజాల తమ్మిన వారి సత్రం దగ్గర కానీ, నువ్వు కబ్జా చేసిన కోటా జయరాం పొలం వద్ద కానీ, రంగనాయక స్వామి గుడి దగ్గరకు కానీ వెళ్తే అక్కడి స్థానికులు నీ రప్పా.. రప్పా.. సంగతి చెప్తారు' అంటూ బోడె ప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## కమ్యూనిస్టు యోధుడు దొడ్డ నారాయణ రావు మృతి బాధాకరం

– ఎర్నేని వెంకటరత్నం బాబు



కోదాడ, జులై 12 ( సాక్ష్యం) కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు మండల కేంద్రానికి చెందిన సిపిఐ నేత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, విప్లవ ధీరుడు, దొడ్డ నారాయణ రావు మృతి చాలా బాధాకరమని కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం చిలుకూరు గ్రామంలో నారాయణరావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దొడ్డ నారాయణ రావు నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డ మహోన్నతమైన వ్యక్తి, 1940వ దశాబ్దంలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పోరాట పటిమగల వీరుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి, చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డ నారాయణరావు ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన వ్యక్తి నారాయణరావు అని అన్నారు. సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, కోదాడ మున్సిపల్ మాజీ వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు, డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, వేమూరి విద్యాసాగర్, రావెల కృష్ణారావు, శేషు, ప్రజలు పాల్గొని వారికి ఘన నివాళులు నివాళులర్పించారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయాలి

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు



కోదాడ జులై 12 (సాక్ష్యం ) ఈనెల 14వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పోలింగ్ బూత్ నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలివచ్చి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ప్రబారి రాజమౌళి, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య, నూనె సులోచన, కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, హనుమంతరావు, ఓరుగంటి కిట్టు, జిల్లా జనార్ధన్ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావు



కోదాడ జులై 12 (సాక్ష్యం ) ఆత్మ విశ్వాసం ఒక రోజు పూసి వాడి పోయే పూవు లకి, ఎంత ఆత్మ విశ్వాసం ఉందో కదా, మనుషులం మనం .ఆమాత్రం ఉండదా మనకు ఆత్మ స్థైర్యం."మనిషి" అన్నవాడు ఎప్పుడూ ధైర్యంగా ఉండాలి. అంతేకాదు కష్టమైనా, సుఖమైనా సమభావనతో ఉంటూ నవ్వుతూ ఉండాలి.అప్పుడే మనిషికి "జీవితం" అంటే భయం ఉండదు. మరియు "భవిష్యత్తు" అంటే బాధ ఉండదు.వర్షం కురిసిన తర్వాతనే ప్రకృతి మరింత అందంగా కనిపిస్తుంది.అలాగే మనిషి జీవితం కూడా అంతే.సమస్యలు కష్టాలు అధిగమిస్తేనే జీవితం విలువ" తెలుస్తుందన్నారు.

## వంగపల్లి పద్మకు తెలుగు వెలుగు సాహితీ వేదిక పురస్కారం





కోదాడ జులై 12 (సాక్ష్యం) కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వంగపల్లి పద్మ కు భారతరత్న పీవీ నరసింహారావు తెలుగు వెలుగు సాహితీ వేదిక పురస్కారం వరించింది. శనివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభ కళావేదికలో పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సాహితీ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు పోలోజు రాజకుమార్ చార్యులు చేతులమీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. గత పది సంవత్సరాలుగా ఉద్యోగ సామాజిక సేవా రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ తనకు ఈ అవార్డును అందించినట్లు వంగపల్లి పద్మ తెలిపారు. కాగా పురస్కారం రావడం పట్ల కోదాడ పట్టణ ప్రముఖులు, తోటి ఉద్యోగులు హర్ష వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## వాక్ వే వదలాలని ఆర్ఎంకు వినతి



ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూలై 12: ఆర్మూర్ మున్సిపాలిటీ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నూతనంగా నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ కు వాక్ వే వదలాలని ఆర్మూర్ డిపో మేనేజర్ రవీందర్ కు శనివారం వినతి పత్రాన్ని అందించారు. బస్టాండ్ కి ఉత్తరం వైపు నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ కు రెండు చివరల ప్రయాణికుల సౌకర్యార్థం వాక్ వే ను వదలాలని, దీని ద్వారా హౌసింగ్ బోర్డ్ కాలనీ యందు గల కళాశాల విద్యార్థులకు, జర్నలిస్ట్ జర్నలిస్ట్ కాలనీ శ్రీ రామకాలనీ,విద్యానగర్, గణేష్నగర్కాలనీలాప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని, ప్రహరీ గోడ పూర్తిగా నిర్మించడం ద్వారా ఈ కాలనీలకు వెళ్లే వారికి చుట్టూ తిరిగి పోవాల్సిన అవసరం ఏర్పడుతుందని ముఖ్యంగా విద్యార్థులు అవస్థల పాలవుతున్నందున ప్రహరీ గోడకు ఇరువైపులా వాక్కువే వదిలి నిర్మించాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఇదిలా ఉండగా ఉత్తరం వైపు నూతనంగా బైపాస్ రోడ్డు నిర్మించడం ద్వారా ప్రయాణికుల రాకపోకలు ఉత్తరం వైపు నుండే అధికంగా ఉన్నందున ప్రహరి గోడకు తప్పకుండా వాక్కువేను బదిలీ నిర్మించాలని వారు కోరారు.

## పల్లాను పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ మోహినాబాద్ ఫామ్ హౌస్ లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు బుస రమేష్ యాదవ్ శనివారం రోజున పరామర్శించడం జరిగింది, పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కోలుకుంటానని ఆగస్టు 15న నియోజకవర్గంలో అడుగు పెడతానని జనగామ అభివృద్ధికి ఎప్పుడు తోడ్పడుతానని ఇప్పుడు నా ప్రజల బాగవులే నాకు ముఖ్యమని అన్నారు జులై 7న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ తరిగొప్పుల మండల కేంద్రంలో ఉచిత నోటు పుస్తకాల పంపిణీ విజయవంతంగా చేశారని నేను ఆరోగ్యంగా ఉంటే టీజేయు మాకు ఆహ్వానం పంపించినందుకు అంత మంచి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల మధ్యలో గడిపే వాడనని జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టు సమస్యలే కాకుండా విద్యార్థులకు ఉపయోగపడే ఇంత మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు ఇంత మంచి కార్యక్రమం విజయవంతం చేసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సభ్యుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు, మీ జర్నలిస్టుల శ్రేయస్సుకు ఎప్పుడు నేను తోడ్పడుతూ నా సహాయ సహకారాలు అందిస్తా అన్నారు.

## వక్ బోర్డ్ చైర్మన్‌కు సన్మానం: ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్

రామారెడ్డి జూలై 12 (సాక్ష్యం న్యూస్ )ఎల్లారెడ్డి కాంసెన్సీ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ,క్యాంప్ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తల సమీక్ష సమావేశంలో రాష్ట్ర వక్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుసేన్ కు మర్యాదపూర్వకంగా ఘనంగా రామారెడ్డి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుఫ్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు తూర్పు రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షురాలు అవుసలి భవానికి అవమానం




నారాయణఖేడ్ జులై 12( సాక్ష్యం న్యూస్ ) నారాయణఖేడ్ పట్టణంలో శనివారం నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధుల సమావేశంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భవానికి తీవ్ర అవమానం జరిగింది. స్టేజిపై ఎటువంటి పదవులు లేనివారు కూర్చొని జిల్లా అధ్యక్షురాలికి కనీసం కూర్చోడానికి కుర్చీ కూడ వేయకపోవడంతో ఆమె సమావేశం నుండి తిరిగివెళ్లిపోయారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



బోయిన్పల్లి జూలై 12 (సాక్ష్యం న్యూస్) అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులు వెంకటాపురం నివాసులు కే సుధా 34500 రూపాయలు, ఏ రాజు 60000 రూపాయలు, కే నారాయణ 100000 లక్ష రూపాయల ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, వెంకన్న, శోభన్, విజయ శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 414వ రోజు అన్నదానం



వరంగల్ జులై 12 (సాక్ష్యం న్యూస్ ) :యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన కొంగ నర్సింగం – రోహిణి దంపతుల కుమారుడు " కొంగ రాహుల్ " పుట్టినరోజు సందర్భంగా కొంగ నర్సింగం – రోహిణి దంపతుల సహకారంతో ప్రశాంత్ నగర్, కాజీపేట, హనుమకొండ జిల్లాలోని సహృదయ అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 414వ రోజు అన్నం వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంగ నర్సింగం – రోహిణి, కొంగ రాహుల్, శ్రీనివాస్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గోన్నారు.

## దాతల సహకారంతో గ్రంథాలయానికి న్యూస్ పేపర్లు

గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు



కోదాడ జూలై 12 (సాక్ష్యం ) మండలంలోని గణపవరం గ్రామంలోని వర వర రంగనాయక బాషా నిలయం గ్రంథాలయానికి దాతల సహకారంతో 9 రకాల న్యూస్ పేపర్స్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ దాతలు బల్గూరి దుర్గయ్య, వట్టే సీతారామయ్య , ఇర్ల అచ్చిరెడ్డి , కత్తి శంకర్ రావు , వోరుగంటి శంభుప్రసాద్, నాయిని మల్లయ్య, పుట్టపాక పిచ్చయ్య లను అభినందించారు. ఈర్ల లక్ష్మారెడ్డి, సంపటం శ్రీనివాస రావు, సాయిని వెంకటేశ్వర్లు, కుక్కడపు గోపయ్య, పోశం పెద్ద కొండలు, బాలబోయిన వీరస్వామి, చిట్టా గోవిందరెడ్డి, రేవూరి సలీమ్, యమా ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, రంగారావు, శ్రీను. బుచ్చయ్య పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

– పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





వరంగల్ జులై 12 (సాక్ష్యం న్యూస్ ) : రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. గీసుగొండ మండలం కోనాయ మాకుల రైతు వేదిక యందు 15వ,16 వ డివిజన్ తోపాటు గీసుగొండ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి ద్వారా ఇప్పటివరకు 4030 మంది లబ్ధిదారులకు 27 కోట్ల 63 లక్షల 72 వేల 700 రూపాయలు పంపిణీ చేసామన్నారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఇప్పటివరకు 14 విడతలుగా పంపిణీ చేశామని, గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ వాళ్లు అంటేనే సీఎంఆర్ఎఫ్ , కళ్యాణ లక్ష్మి పక్కన పెట్టే వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడాను ప్రజలు గుర్తించాలన్నారు. గత ఉమ్మడి ఆంధ్ర పాలకుల కంటే ఎక్కువగా కల్వకుంట్ల ఫ్యామిలీ దోచుకున్నారన్నారని విమర్శించారు. టిఆర్ఎస్ నాయకులు బోగస్ మాటలతో నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, బిఆర్ఎస్ కుటుంబం రాబందుల కుటుంబమన్నారు. సోషల్ మీడియా వేదిక ద్వారా బిఆర్ఎస్, బిజెపి నాయకుల అసత్యపు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారు.

## బీసీలకు ద్రోహం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు



సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ అధ్యక్షతన శివంపేట మండలమాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కుల గణన బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల బీసీలకు ప్రస్తుతం ఉన్న 23% రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతాం అని ఇది కాంగ్రెస్ ఇచ్చిన హామీ. కానీ గడిచిన 18 నెలల కాలంలో దానిని అమలు చేయాలని చిత్తశుద్ధి హస్తం పార్టీలో ఏ కోశానా లేకుండా పోయింది. కమిషనర్ నియామకం ఇంటింటి సర్వే నిర్వాహన నివేదికలు అసెంబ్లీలో బిల్లుల ఆమోదం వరకు ప్రభుత్వం వ్యవహరించిన తీరే ఎందుకు అడ్డం పడుతున్నది .అంతేకాదు కేంద్రం 9వ షెడ్యూల్లో చేర్చాలని అది కాదంటే పార్టీ పరమైన రిజర్వేషన్లు కల్పిస్తామని ఒకసారి రాజ్యాంగబద్ధంగా కల్పిస్తామని మరోసారి ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని ఇప్పుడు ఇలా పూటకో మాట చెబుతూ రిజర్వేషన్ల అంశాన్ని పూర్తిగా గందరగోళం చేస్తున్నది. కాంగ్రెస్ అనుసరించిన విధానాల ఫలితంగా అనేక న్యాయపరమైన సవాలు ఎదరవడమే కాదు చివరికి ఉన్న రిజర్వేషన్లు దక్కకుండా పోయే ప్రమాదం వచ్చి పడిందన్న ఆందోళన బీసీ వర్గాల్లో వ్యక్తం అవుతున్నది. కాంగ్రెస్ విధాన రహిత లోప బుయిస్టి మార్గదర్శకాలతో రిజర్వేషన్ల అంశం పీటముడిగా మారింది. తెలంగాణలో బీసీలకు 42 శాతం అమలు చేసే వరకు పోరాడుతామని అన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అయినా కూడా గ్రామపంచాయతీలో అభివృద్ధి కుంటుపడింది. గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించిందని హెద్దేవా చేశారు . ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి , మాజీ ఎంపిటిసి గోవింద నాయక్, మండలంలోని వివిధ గ్రామాలసీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖాజీపేటలో జాతీయస్థాయి ఖోఖో పోటీలు

## – రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి – జంగా'కు ఘన సన్మానం

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** రాష్ట్ర క్రీడా చరిత్రలో తొలిసారిగా సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ కు ఖాజీపేట ఆతిథ్యమివ్వనున్నట్లు తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ ,రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి తెలిపారు. ఈ మేరకు వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలోని శ్యామల గార్డెన్ లో ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ ఎన్నికైన జంగా రాఘవరెడ్డి,కేకేఎఫ్ఐ ఉపాధ్యక్షులు సీతారాంరెడ్డి,కేకేఎఫ్ఐ కార్యవర్గ సభ్యులు ఎన్, కృష్ణమూర్తి,ప్రసాద్, సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వై మహేందర్ రావుల సన్మానం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఖో ఖో ఫెడరేషన్ లో ప్రతిష్టాత్మకమైన ఎథిక్స్ కమిటీ కన్వీనర్ల తన ఎన్నికకు సహకరించిన ఖోఖో ఫెడరేషన్ బాధ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలో క్రమశిక్షణ తో కూడిన ఖోఖోను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. జాతీయస్థాయి వేదికగా తెలంగాణ క్రీడాకారులు



రాణించేందుకు దాదాపు 12 లక్షలతో ఖోఖో మ్యాట్లను అందించినట్లు చెప్పారు. పర్యవసరంగా సబ్ జూనియర్ నేషనల్లో మన రాష్ట్ర జట్టు రజత పతకం సాధించినట్లు చెప్పారు. ఖోఖో తోపాటు మిగతా క్రీడల అభివృద్ధికై ఉనికికిచర్ల సమీపంలో ఎమ్మెల్యే కడియం సహకారంతో మినీ స్టేడియం తో పాటు క్రీడా పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు .ఈ విషయమై త్వరలో ముఖ్యమంత్రి క్రీడా సంఘాల ఆధ్వర్యంలో కలవనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం క్రీడారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్లో క్రీడా రంగానికి



465 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం నుండి క్రీడా సంఘాలకు అందించవలసి ఉన్న 12 కోట్లను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీతారామిరెడ్డి మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలోనే ఖో ఖో క్రీడాభివృద్ధికి విశేషంగా కృషిచేసిన జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో దక్షిణ భారతదేశంతోపాటు దేశంలో ఖోఖో క్రీడ గణనీయంగా అభివృద్ధి చెందినున్నట్లు చెప్పారు. సమర్థుడైన జంగాకు ఈ పదవి వరించిందన్నారు. జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీల విజయవంత నిర్వహణకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంపూర్ణ సహకారం అందించనున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రానికి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో కీలక పదవులను లభించడం సంతోషదాయకమన్నారు. ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో రాష్ట్రంలో ఈ క్రీడ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో జాతీయస్థాయి పోటీలను కనివిని ఎరగని రీతిలో నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం వరంగల్ జిల్లా ఖోఖోఅసోసియేషన్ తో పాటు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోకో అసోసియేషన్లు,తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్,అథ్లెటిక్స్,రెజ్లింగ్, జూడో అసోసియేషన్ ల ఆధ్వర్యంలో జంగా రాఘవరెడ్డిని సన్మాన పత్రాలు,జ్ఞాపికలు అందజేసి గజమాలలతో ఘనంగా సన్మానించారు. జంగా రాఘవరెడ్డి తో పాటు మిగతా పదవులకు ఎంపికైనా సీతారామిరెడ్డి కృష్ణమూర్తి ,ప్రసాద్ మహేందర్ రావు లను అతిధులు సన్మానించారు.

**తరలివచ్చిన అభిమానులు..**

ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్గా ఎన్నికైన జంగా రాఘవరెడ్డి సన్మాన కార్యక్రమానికి క్రీడా సంఘాలతో పాటు క్రీడాకారులు,క్రీడా అభిమానులు, జంగా అభిమానులు , నగరంలోని పలు డివిజన్లో తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశేషంగా తరలివచ్చారు. అభిమానులు రాకతో సన్మాన కార్యక్రమం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో వరంగల్ ఖోఖోఅసోసియేషన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కత్తి కుమారస్వామి, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షులు బి. కైలాసం యాదవ్ తెలంగాణ అథ్లెటిక్స్,హ్యాండ్ బాల్,రెజ్లింగ్ అసోసియేషన్ ల ప్రధాన కార్యదర్శులు కే . సారంగపాణి,శ్యామల పవన్ కుమార్, మహమ్మద్ కరీం,వరంగల్ జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు పి రమేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి లిల్లీ ఫ్లోరెన్స్, సాంబశివరావు,ఖో ఖో అసోసియేషన్ బాధ్యులు రాజారపు రమేష్,సురేష్ , స్వప్న,రమణ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయండి



**నారాయణఖేడ్ జులై 12( సాక్ష్యం న్యూస్ )** ఈరోజు నారాయణఖేడ్ లోని సంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ నాలుగో మహాసభలు జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది అనంతరం సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ ఆనంద్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ప్రజల కొరకు నిరంతరం పనిచేస్తుందని చెప్పేసి కష్టజీవుల కోసం పార్టీ పనిచేస్తుందని ఆయన కొనియాడారు నారాయణఖేడ్ లోని పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతను ఆదుకోవాలని వలసలు ఆపాలని మన పక్కనుంచే ప్రవహిస్తున్న మాంజీర జలాలు సాగుకు సాగుకు అందించాలని అనేక బీడీ భూములను వేల ఎకరాల బీడు భూములను భాగ భూములుగా మార్చి రైతుల్ని ఆదుకోవాలని నారాయణఖేడ్ లోని అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నందున ఈ పరిస్థితి నెలకొంది అన్నారు భవిష్యత్తులోనైనా నారాయణఖేడ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్దిష్టమైన నిర్ణయంతో ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి అభివృద్ధి పథంలో నడపాలని డిమాండ్ చేశారు అనేక అంశాల పైన ఈ జిల్లా మహాసభలో చర్చించడానికి దోహదపడు తుందన్నారు మహాసభ విజయవంతం కోసం కార్మికులు కష్టజీవులు ప్రజలందరూ ఆదరించి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చిరంజీవి. అశోక్ అశోక్ ఇసాక్ రాము దత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దు

## – వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) :** వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రోడ్డుప్రమాదాలకు కారణమవుతున్నారని, అటువంటి ప్రమాదాల్లో వారు స్వయంగా ప్రాణాలు కోల్పోయే ఘటనలు కూడా సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా అనేక కుటుంబాలు తీరని నష్టాన్ని చవిచూస్తున్నాయని, ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరపున డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్లో కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీసులకు చిక్కిన వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి, వారి తప్పిదానికి తగిన శిక్షలు విధించబడుతున్నాయని కమిషనర్ తెలిపారు. జూలై 05వ తేదీ నుండి వారం రోజుల్లో జరిగిన తనిఖీల్లో మొత్తం కేసులు 490 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కేసులు నమోదు అయ్యాయి. ఇందులో 22 మంది వాహనదారులకు కోర్టు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించగా, మిగితా మొత్తం వాహనదారులు కోర్టు కు 4,46,800/– జరిమానా చెల్లించారు. ఇందులో హన్మకొండ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో 182 కేసులు నమోదు కాగా, 8మందికి జైలు శిక్ష పడగా, 2,05,100/– రూపాయల జరిమానాను కోర్టు చెల్లించారు. ఇదే రీతిలో వరంగల్ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో కేసుల126 కేసుల్లో,9మందికి జైలు శిక్ష పడగా, 1,55,000/– జరిమానా, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 125 కేసుల్లో ఐదుగుకి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో 1,16,700/– జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ వాహనదారులకు సూచిస్తూ "మీ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ తప్పిదం వల్ల ఇతరుల ప్రాణాలు పోవచ్చు. కొందరు శాశ్వతంగాను, మరికొందరు జీవితాంతం మానసిక లేదా శారీరక వికారాలతో బాధపడే పరిస్థితి ఎదుర్కొంటారు. వాహనదారులు మీ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ పోలీసుల ప్రధాన లక్ష్యం" అని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# మృతదేహాం తారుమారు..

## – మైలారం ఘటనలో బతికేవున్న బాధితుడు



**వరంగల్ జూలై12(సాక్ష్యం న్యూస్) :** వరంగల్ ఎంజీఎం దవాఖానలో మృతదేహాలు మారిన ఘటనలో మరో విస్తుపోయే విషయం వెలుగులోకి వచ్చింది. బాధితుడు బతికే ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సమయంలో పోలీసులకు ఔట్ పోస్ట్ పోలీసులు తప్పుగా సమాచారం అందించడం అసలు కారణంగా గుర్తించారు. జూలై 9న రైలు పట్టాలపై గాయాలతో పడివున్న వ్యక్తిని వరంగల్ రైల్వే పోలీసులు 108 అంబులెన్సులో ఎంజీఎం దవాఖానకు తరలించారు. అదే సమయంలో తొర్రూరు నుంచి మరో వ్యక్తిని స్పృహ కోల్పోయిన స్థితిలో హాస్పిటల్కు తీసుకువచ్చారు. అయితే రైల్వే పోలీసులు తరలించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో రైల్వే పోలీసులకు అందించాల్సిన సమాచారాన్ని ఔట్ పోస్ట్ పోలీసులు కుమారస్వామిగా భావించి తొర్రూరు పోలీసులకు సమాచారం అందించడంతో సమస్య ఉత్పన్నమైంది. తొర్రూరు పోలీసులు 10వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో గోక కుమారస్వామి భార్య రమకు తన భర్త మృతి చెందినట్లు సమాచారం అందించారు. శుక్రవారం ఉదయం పోలీస్ స్టేషన్కు వెళ్లిన రమ, కుటుంబ సభ్యులకు ఎంజీఎం హాస్పిటల్ మార్చురీకి వచ్చి మృతదేహాన్ని తీసుకువెళ్లాలని సూచించారు. దీంతో మార్చురీ చేరుకున్న కుమారస్వామి భార్య రమ.. శవాన్ని పరిశీలించి చాలాకాలంగా తనతో నివసించకపోవడం కారణంగా పోల్చుకోలేక పోతున్నాను అని చెప్పడంతో పోలీసులు కుమారస్వామి బావమరిది చూపించారు. అతను సైతం పోల్చుకోలేక పోయినప్పటికీ పోలీసులు మృతదేహం కుమారస్వామిదేనని తీసుకువెళ్లాలని ఆదేశించడంతో అంబులెన్స్లో గ్రామానికి తరలించారు. అంత్యక్రియల సమయంలో మృతుడి చేతిపై ఉన్న పచ్చబొట్టును చూసిన కూతురు, కుమారస్వామి తోబుట్టువులు.. మృతదేహం కుమారస్వామి కాదని గొడవకు దిగారు. పోలీసులకు సమాచారం అందించి, మృతదేహాన్ని తిరిగి ఎంజీఎం మార్చురీకి తరలించామని వెల్లడించారు. తొర్రూరు నుంచి 108 వాహనంలో తీసుకువచ్చిన కుమారస్వామి మాత్రం ప్రస్తుతం ఐదవ వార్డులో చికిత్స పొందుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. చికిత్స పొందుతున్న వ్యక్తి కుమారస్వామి యేనని కుటుంబసభ్యులు ధృవీకరించ వలసి ఉంది.రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన రమకు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెలికట్టె కు చెందిన గోక కుమారస్వామి(55)తో 35 ఏండ్ల క్రితం వివాహమైంది. వీరికి కుమార్తె ఉన్నది. జీవనోపాధి కోసం కొంతకాలం వీరు సూరత్కు వెళ్లగా కుమారస్వామి మద్యానికి బానిసయ్యాడు. ఆ తర్వాత తిరిగి వచ్చి భార్యాభర్తలు వేర్వేరుగా ఉంటున్నారు. కుమారస్వామి తొర్రూరులో భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న క్రమంలో ఈ నెల 9న వరంగల్–ఖమ్మం జాతీయ రహదారి సమీపంలో గాయపడగా పోలీసులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

# బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% శాతం హర్షనీయం

– కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం
– సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలాభిషేకం



**కామారెడ్డి ప్రతినిధి జూలై12(సాక్ష్యం న్యూస్):** మాచారెడ్డి మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మాచారెడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. సబ్బండవర్ణాల అభివృద్ధి కాంగ్రెస్ ద్యేయం మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ నౌశిలాల్ నాయక్ మాట్లాడుతూ.సబ్బండ వర్ణాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం పని చేస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రివర్గంతో పాటు, పార్టీ అధ్యక్షున్ని బీసీ వర్గానికి కేటాయించి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకుందని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సొంతింటి కలను నెరవేరుస్తూ పేదల గుండెల్లో నిలిచిపోయిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలను కించపరుస్తూ మంత్రివర్గంలో ఒక పదవి కూడా ఇవ్వని నియంత ప్రభుత్వం కేసీఆర్ అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్వేచ్ఛకు మారుపేరని అన్నారు. దొరల పాలనలో సబ్బండ వర్ణాలు అణిగిపోయాయని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియను కామారెడ్డి లోని షబ్బీర్ అలీ ఇంట్లో ప్రక్రియను పూర్తి చేసి ఎన్నికల హామీలో భాగంగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. అమలును జీర్ణించుకోలేకనే ప్రతిపక్షాలు దయ్యాలు వేదాలను వల్లించినట్లు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పిన బి.ఆర్.ఎస్ కు బుద్ధి రావడం లేదని ఎద్దేవా చేశారు. ఇకనైనా ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వానికి సూచనలు ఇస్తూ ప్రతిపక్ష హోదాను కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నునావత్ గణేష్ నాయక్, యూత్ అధ్యక్షులు రాజిరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, బన్సీ లాల్ నాయక్, రావుల ప్రభాకర్, ఎన్ ఎస్ యు అధ్యక్షులు బద్రి, సదర్ నాయక్, సతీష్, సంజీవ్ కుమార్, తిరుపతి, రవి, రవీందర్, ప్రకాష్,బన్సీ,తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

## తెలంగాణ మేదరి మహేంద్ర ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రతాపగిరి ప్రసాద్



**హన్మకొండ ,జులై 12 (సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణ మేదరి మహేంద్ర ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రభుత్వ ఆప్థాల్మిక్ ఆఫీసర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియమించడం జరిగింది. అలాగె మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా వలపరెడ్డి పద్మను నియమించారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని హన్మకొండ జిల్లా మేదరి మహేంద్ర సంఘం ఆద్వర్యంలో శనివారం హెచ్ ఎం కె హాల్ భీమారం నందు జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మేదరి బిడ్డ బంగారు భవిష్యత్తుకు కావలసిన విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో నిరంతర శిక్షణ నైపుణ్యాలను కల్పించుటకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జోర్రి గల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్,కోశాధికారి పాత కోటి ఉమా, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు దీకొండ సరిత రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మదిరే నాగరాజు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ప్రతాపగిరి శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సర్టిఫికెట్ల తయారీదారు అరెస్ట్



**వరంగల్ జిల్లా .జూలై12(సాక్ష్యం న్యూస్):** నకిలీ సర్టిఫికెట్లను తయారు చేస్తున్న నల్లవెల్లి అమరేందర్ (35), తండ్రి రాజేశ్వర్ రావు,నయీంనగర్, హనుమకొండ నివాసిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతడు గత కొన్ని రోజులుగా పోచమ్మ మైదాన్, వేణురావు కాలనీ ఏరియాలో "హనుమాన్ ఆన్లైన్ సెంటర్" పేరుతో ఒక దుకాణాన్ని నడుపుతున్నాడు. అమరేందర్ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులను మోసం చేస్తూ, అధికారుల సంతకాలను ఫోర్జరీ చేస్తున్నాడు. హైదరాబాద్ మున్సిపాలిటీకి చెందిన, వరంగల్ రెవెన్యూ అధికారులకు సంబంధించిన సంతకాలతో రెసిడెన్షియల్, మున్సిపాలిటీ బర్త్ సర్టిఫికెట్లను తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఏజెంట్లను పెట్టుకొని, ఆధార్ కార్డులో మార్పులు. చేర్పులు కావాల్సిన ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని, అధిక డబ్బులు వసూలు చేసి జననం, నివాస సర్టిఫికెట్లను తయారు. చేస్తున్నాడు. అలాగే ఆధార్ సెంటర్ల వారితో కుమ్మక్కై ఆధార్ కార్డులను కూడా తయారు చేస్తుండగా, నమ్మదగిన సమాచారంతో వరంగల్ టాస్క్ ఫోర్స్ అధికారులు, మట్టెవాడ పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అమరేంద్రను పట్టుకున్నారు. అమరేందర్ వద్ద నుంచి హైదరాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన ఖాళీ ఫార్మాట్ పేపర్స్, మీసేవ ఫార్మాట్ పేపర్స్ (ముద్రించినవి), ప్రింటర్, కీబోర్డు, రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు ఇలాంటి నకిలీ ఆన్లైన్ మోసాల బారిన పడకుండా సంబంధిత అధికారుల ద్వారా మాత్రమే సర్టిఫికెట్లను పొందాలని, లేనిచో ఎవరైనా తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అమరేంద్ర పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి డిమాండ్ కు తరలించారు.

# శ్రీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధి పనులు కోసం విరాళాల ఆహ్వానం

**రాజంపేట జూలై12(సాక్ష్యం న్యూస్)** రాజంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రధాన ముఖద్వారం, ప్రహరీ గోడల పునరుద్ధరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గతంలో పాతబడిన గోడలు కూలిపోవడంతో భక్తుల భద్రత కోసం వెంటనే చర్యలు తీసుకుని నిర్మాణ పనులు ప్రారంభించినట్లు శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు తెలిపారు. అలాగే ఆలయ అభివృద్ధి కోసం అనేక భక్తులు ఇప్పటికే విరాళాలను అందిస్తున్నారని, అయినప్పటికీ పనులను మరింత వేగవంతం చేయడానికి మరిన్ని విరాళాలు అవసరమని పేర్కొన్నారు. భక్తులు ఫోన్పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు సౌకర్యాల ద్వారా కూడా తమ సహకారాన్ని అందించవచ్చని సమితి సూచించింది. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత సుందరంగా, సురక్షితంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం, అని సమితి ప్రతినిధులు తెలిపారు. విరాళాల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: జుక్కంటి శ్రీనివాస్ రెడ్డి %– 86072 26877 కుంభాజీ నరేష్ చారి %–% 99514 32589, ఈ పవిత్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని సేవా సమితి భక్తులను కోరుతోంది.






# సెంచరీతో చరిత్ర సృష్టించిన కేఎల్ రాహుల్

ఇంగ్లండ్ గడ్డపై టీమిండియా స్టార్ ఓపెనర్ కేఎల్ రాహుల్ దుమ్మురేపుతున్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్–సచిన్ ట్రోఫీలో రెండో సెంచరీ నమోదు చేశాడు. లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో సింగిల్ తీసిన రాహుల్.. 176 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అద్భుతమైన బ్యాటింగ్‌తో కీలక భాగస్వామ్యాలతో రాహుల్ జట్టును ఆదుకున్నాడు. అయితే సెంచరీ పూర్తయిన వెంటనే షోయబ్ బషీర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. కరుణ్ నాయర్‌తో కలిసి రెండో వికెట్‌కు 61 పరుగులు జోడించిన రాహుల్.. రిషభ్ పంత్‌తో నాలుగో వికెట్‌కు 141 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.క్రికెట్ పుట్టిల్లు లార్డ్స్‌లో రాహుల్‌కు ఇది రెండో సెంచరీ. దాంతో ఓ అరుదైన రికార్డ్‌ను కేఎల్ రాహుల్ తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్ట్‌ల్లో లార్డ్స్ వేదికగా రెండు శతకాలు నమోదు చేసిన తొలి ఆసియా ఓపెనర్‌గా నిలిచాడు. ఈ ఘనతను అందుకున్న రెండో బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. రాహుల్ కంటే ముందు టీమిండియా దిగ్గజ క్రికెటర్ వెంగ్‌సర్కార్ లార్డ్స్ వేదికగా మూడు సెంచరీలు బాదాడు. లార్డ్స్ వేదికగా కేఎల్ రాహుల్ తన తొలి శతకాన్ని 2021లో నమోదు చేశాడు. ఆ మ్యాచ్‌లో టీమిండియా 151 పరుగుల తేడాతో విజయం సాధించింది. విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజాలు లార్డ్స్ వేదికగా సెంచరీ అందుకోలేకపోయారు. లార్డ్స్ మైదానంలో భారత్ నుంచి 10 మంది బ్యాటర్లు మాత్రమే సెంచరీలు నమోదు చేసి హానర్ బోర్డులో తమ పేరును లిఖించుకున్నారు.ఓవరాల్‌గా కేఎల్ రాహుల్‌కు ఇది 10వ టెస్ట్ సెంచరీ కాగా.. ఇంగ్లండ్ గడ్డపై నాలుగో టెస్ట్ శతకం. దాంతో ఇంగ్లండ్ గడ్డపై మూడు సెంచరీలు సాధించిన తొలి భారత ఓపెనర్‌గా రాహుల్ నిలిచాడు. గ్రేమ్ స్మిత్(5 సెంచరీలు) తర్వాత 2000 నుంచి ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక సెంచరీలు బాదిన విదేశీ ఓపెనర్‌గా రికార్డ్ అందుకున్నాడు. రాహుల్ సాధించిన 10 టెస్ట్ సెంచరీల్లో 9 శతకాలు విదేశీ గడ్డపైనే నమోదు చేయడం గమనార్హం. ఇందులో ఇంగ్లండ్ గడ్డపై నాలుగు, దక్షిణాఫ్రికాలో రెండు, ఆస్ట్రేలియా, శ్రీలంక, వెస్టిండీస్‌లలో ఒక్కో సెంచరీలు ఉన్నాయి. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు 5 ఇన్నింగ్స్‌లు ఆడిన రాహుల్ 42, 137,2, 55, 100 పరుగులతో రాణించాడు.



# టీ20 ప్రపంచ కప్ టోర్నీకి ఇటలీ మొదటిసారిగా అర్హత

టీ20 క్రికెట్ పరిచయం తర్వాత ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ప్రజాదరణ పొందుతోంది. మూడు గంటల్లోనే మ్యాచ్ ఉత్సాహంగా ముగుస్తుంది. కాబట్టి అనేక యూరోపియన్ దేశాలు క్రికెట్ ఆడేందుకు ఆసక్తిని చూపుతున్నాయి. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న టీ20 ప్రపంచ కప్ టోర్నీకి ఇటలీ మొదటిసారిగా అర్హత సాధించింది. దీని ద్వారా ఇప్పటివరకు క్రికెట్ వైపు చూడని యూరోపియన్ దేశాలలో ఇటలీ అర్హత సాధించడం ఒక ప్రత్యేకత. టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ కోసం యూరోపియన్ ప్రాంతీయ క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఇటలీ, నెదర్లాండ్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఇటలీ నిర్దేశించిన 135 పరుగుల లక్ష్యాన్ని నెదర్లాండ్స్ జట్టు 16.2 ఓవర్లలో ఛేదించింది. దీని ద్వారా నెదర్లాండ్స్ జట్టు టీ20 ప్రపంచ కప్ టోర్నీకి నేరుగా అర్హత సాధించింది.

నెదర్లాండ్స్ జట్టుపై ఇటలీ ఓడినప్పటికీ.. గ్రూప్‌లో 4 మ్యాచ్ లు ఆడిన ఇటలీ 2 విజయాలు, ఒక పరాజయం, ఒక ఫలితం తేలని మ్యాచ్‌తో 5 పాయింట్లు ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలవడం ద్వారా ముందంజ వేసింది.పాయింట్ల పట్టికలో స్కాట్లాండ్ జట్టుతో పోలిస్తే అధిక రన్ రేట్ సాధించిన ఇటలీ జట్టు ప్రస్తుతం టీ20 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధించింది. ఇదిలా ఉండగా.. గత 4 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్లలో స్థానం సంపాదించిన స్కాట్లాండ్ జట్టు ప్రస్తుతం టీ20 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధించకుండానే నిష్క్రమించింది. మొత్తం 20 జట్లు 2026 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఆడనున్నాయి. ప్రస్తుతం వరకు 15 జట్లు అర్హత సాధించాయి. ఇంకా ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్ టోర్నమెంట్ నుంచి 3 జట్లు, ఆఫ్రికా క్వాలిఫయర్ ద్వారా రెండు జట్లు ప్రపంచ కప్ టోర్నమెంట్‌కు అర్హత సాధించనున్నాయి.ఈ నేపథ్యంలో మాజీ ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్ ఆటగాడు జో బర్న్స్ ప్రస్తుతం ఇటలీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. గత టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ సమయంలో పాకిస్థాన్ అమెరికా జట్టుతో ఓడిపోయిన నేపథ్యంలో.. ప్రస్తుతం ఇటలీ జట్టు ప్రపంచ కప్ టీ20 టోర్నమెంట్‌లో ఆడనున్నందున పాకిస్తాన్ జట్టు జాగ్రత్తగా ఉండాలని భారత అభిమానులు సరదాగా కామెంట్లు చేస్తున్నారు.

# కరుణ్ నాయర్ తన స్థానాన్ని నిలబెట్టుకోవాల్సిందే

ఎనిమిదేళ్ల తర్వాత టీమిండియాలోకి తిరిగి వచ్చిన కరుణ్ నాయర్ ఇప్పటివరకు ఇంగ్లాండ్ పర్యటనలో తన బ్యాటింగ్‌తో ఆకట్టుకోలేకపోయాడు. అతనిపై అభిమానులకు చాలా అంచనాలు పెట్టుకున్నారు. కానీ కరుణ్ నాయర్ వాళ్ల ఆశల మీద నీళ్లు చల్లాడు. కరుణ్ నాయర్ ఐదు ఇన్నింగ్స్‌లలో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోయాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో మొత్తం 13 సెంచరీలు నమోదయ్యాయి. అందులో శుభ్‌మన్ గిల్ ఒక డబుల్ సెంచరీ కూడా ఉంది. కానీ కరుణ్ నాయర్ బెస్ట్ స్కోరు కేవలం 40 పరుగులు మాత్రమే. ఈ టెస్ట్ సిరీస్‌లో భారత ఆటగాడు ఐదు ఇన్నింగ్స్‌లలో కేవలం 23.40 సగటుతో 117 పరుగులు మాత్రమే చేశాడు. ఈ రెండు జట్ల మధ్య జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో కరుణ్ నాయర్ ఖాతా కూడా ఓపెన్ చేయలేకపోయాడు. రెండో ఇన్నింగ్స్‌లో 20 పరుగులు చేశాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో కూడా కరుణ్ నాయర్ నుంచి పెద్ద ఇన్నింగ్స్ ఆశించారు. కానీ తను టీమిండియా అభిమానులను నిరాశపరిచాడు. టీమిండియా ఈ మ్యాచ్‌ను 336 పరుగుల తేడాతో గెలిచినప్పటికీ, నాయర్ మొదటి ఇన్నింగ్స్‌లో 31 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 26 పరుగులు మాత్రమే చేశాడు.మూడో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో అతను 40 పరుగులు చేశాడు.. ఇది ఈ సిరీస్‌లో అతని బెస్ట్ స్కోరు. కరుణ్ నాయర్‌కు వరుసగా ఛాన్సులు వస్తున్నాయి కానీ అతను వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నాడు. కరుణ్ నాయర్ టీమిండియాలోకి 8 ఏళ్ల తర్వాత రీఎంట్రీ ఇచ్చాడు.

అతను టెస్ట్ క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ కూడా సాధించాడు. అంతకుముందు ఈ భారత బ్యాట్స్‌మెన్ దేశీయ క్రికెట్‌లో చాలా బాగా రాణించాడు. అతను కర్ణాటక టీం తరపున ఆడి భారీ పరుగులు సాధించాడు.

కానీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వచ్చిన తర్వాత అతని ఫామ్ పడిపోయింది. కరుణ్ నాయర్ అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్ గణాంకాల విషయానికి



వస్తే.. అతను 9 మ్యాచ్‌లలో 44.63 సగటుతో 491 పరుగులు చేశాడు. అతని బెస్ట్ స్కోరు 303 నాటౌట్. ఇంగ్లాండ్ మీద అతను 6 మ్యాచ్‌లలో 8 ఇన్నింగ్స్‌లలో 62.42 సగటుతో 437 పరుగులు చేశాడు.టీమిండియా తరపున కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లలో 120.20 స్ట్రైక్ రేట్‌తో 601 పరుగులు సాధించాడు.

ఇందులో ఒక డబుల్ సెంచరీ, రెండు సెంచరీలు ఉన్నాయి. అంతేకాకుండా, రిషబ్ పంత్ కూడా అద్భుతంగా రాణించి ఇంగ్లాండ్ బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. అతను రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ సిరీస్‌లో భారత ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ కూడా సెంచరీలు సాధించారు. ఈ నేపథ్యంలో కరుణ్ నాయర్ టీమిండియాలో తన స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో పెద్ద స్కోరు చేయడం తనకు చాలా ముఖ్యం.

# కీరన్ పొలార్డ్ సూపర్ ఇన్నింగ్స్

మేజర్ లీగ్ క్రికెట్ 2025 టోర్నమెంట్‌లో ఎంఐ న్యూయార్క్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఛాలెంజర్ మ్యాచ్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టును 7 వికెట్ల తేడాతో ఓడించి ఎంఐ న్యూయార్క్ రెండో సారి టైటిల్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. డల్లాస్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఎంఐ న్యూయార్క్ టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. ముందుగా టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టు బ్యాటింగ్ చేసింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 166 పరుగులు చేసింది. సూపర్ కింగ్స్ బ్యాటర్లలో కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్(42 బంతుల్లో 59 పరుగులు), అకీల్ హుస్సేన్(32 బంతుల్లో 55 పరుగులు), డొనొవాన్ ఫెరీరా(20 బంతుల్లో 32 పరుగులు) రాణించారు. ఈ ముగ్గురి ఇన్నింగ్స్ కారణంగా టెక్సాస్ సూపర్ కింగ్స్ 5 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేయగలిగింది. ఎంఐ న్యూయార్క్ బౌలర్లలో ట్రిస్టన్ లస్



3 వికెట్లు పడగొట్టగా.. రుషిల్ ఉగార్కర్ 2 వికెట్లు తీశాడు. అనంతరం 167 పరుగుల లక్ష్యంలో న్యూయార్క్ జట్టు బరిలోకి దిగగా.. ఆరంభంలోనే క్వింటన్ డికాక్(6) రూపంలో కీలక వికెట్ ను కోల్పోయింది. వన్ డౌన్ బ్యాటర్ మైఖేల్ బ్రేస్‌వెల్(8) కూడా పూర్తిగా విఫలమయ్యాడు. ఓపెనర్ మోనాంక్ పటేల్ 39 బంతుల్లో 49 పరుగులు చేశాడు. దీనితో పాటు నికోలస్ పూరన్ 36 బంతుల్లో అజేయంగా 52 పరుగులు చేశాడు. ఎంఐ న్యూయార్క్ స్టార్ బ్యాటర్ కీరన్ పొలార్డ్ దంచి కొట్టడంతో విజయం సొంతమైంది. పొలార్డ్ 22 బంతుల్లోనే 213.64 స్ట్రైక్ రేట్‌తో 47 పరుగులు చేశాడు. ఐపీఎల్ లాగే ఇప్పుడు మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో కూడా కీరన్ పొలార్డ్ సూపర్ కింగ్స్ ను ఓడించి జట్టుకు భారీ విజయాన్ని అందించి ఫైనల్‌కు చేర్చాడు. నికోలస్ పూరన్, కీరన్ పొలార్డ్ రెచ్చిపోవడంతో 19 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి ఎంఐ న్యూయార్క్ లక్ష్యాన్ని ఛేదించింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ బౌలర్లలో అకీల్, జియా ఉల్ హక్, నూర్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు.లీగ్ దశలో ఎంఐ న్యూయార్క్ ప్రదర్శన అంతగా ఆకట్టుకోనప్పటికీ.. వారు ఏదో విధంగా ప్లేఆఫ్స్‌కు చేరుకున్నారు. ఇప్పుడు వారు టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టును ఓడించి ఫైనల్‌కు చేరుకున్నారు. జులై 13న(సోమవారం) వేకువ జామున 5.30 గంటలకు వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టుతో ఎంఐ న్యూయార్క్ జట్టు తలపడనుంది. వాషింగ్టన్ ప్రదర్శన మొదటి నుంచి బాగుంది. అందుకే ఫైనల్‌లో వారు గెలుపొందేందుకు ఫేవరేట్‌గా ఉన్నారు.




# మీరు అడిగి ప్రశ్న నేను మర్చిపోయా

లార్డ్స్ మైదానం వేదికగా భారత్ – ఇంగ్లాండ్ మధ్య టెస్టు మ్యాచ్ ఆసక్తికరంగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 387 పరుగులకు ఆలౌటైంది. టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ ఇన్నింగ్స్‌లో రఫ్ఫాడించాడు. ఏకంగా ఐదు వికెట్లు నేలకూల్చి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ఇక రెండో రోజు అనంతరం బుమ్రా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నాడు.రెండో రోజు ఆట ముగిసిన తర్వాత టీమ్ఇండియా తరపున బుమ్రా ప్రెస్ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యాడు.అయితే భద్రతా కారణాల దృష్ట్యా జర్నలిస్టుల ఫోన్లు అక్కడే టేబుల్‌పై ఉంచుతారు. ఇక బుమ్రా మీడియాతో క్వాశ్చన్ అండ్ అన్సర్ సెషన్‌లో పాల్గొన్నాడు. అయితే మీడియాకు సమాధానం చెబుతున్న టైమ్‌లో సడెన్‌గా ఓ రిపోర్టర్ ఫోన్ రింగ్ అయ్యింది.వెంటనే బుమ్రా ఓ ఫోన్ వైపునకు చూస్తూ 'ఎవరి భార్యో ఫోన్ చేస్తోంది. కానీ నేను ఈ ఫోన్ ఎత్తను' అని సరదాగా అన్నాడు. దీని తర్వాత బుమ్రా ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలనుకున్నాడు. కానీ 'మీరు అడిగి ప్రశ్న నేను మర్చిపోయా, మీరు ఏమి అడిగారు' అని నవ్వుతూ అన్నాడు. దీంతో సీరియస్ ప్రెస్ కాన్ఫరెన్స్ కాస్త ఒక్కసారిగా ఫన్నీగా మారిపోయింది. అక్కడున్న రిపోర్టర్లు నవ్వుకున్నారు.కాగా, తొలి రోజు ఒకే వికెట్ దక్కించుకున్న బుమ్రా, రెండో రోజు ప్రమాదకరంగా మారాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే రెండు కీలక వికెట్లు స్టోక్స్, రూట్‌ను పెవిలియన్‌కు పంపి టీమ్ఇండియాను గేమ్‌లోకి తీసుకొచ్చాడు. కాసేపటికే డేంజరస్ హ్యారీ బ్రూక్ (11)ను సూపర్ బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక లంచ్ తర్వాత ఆర్చర్‌ను పెవిలియన్ చేర్చి ఐదో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు.భారత్ బ్యాటింగ్ ప్రారంభించింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. క్రీజులో కేఎల్ రాహుల్ 53 పరుగులతో, రిషబ్ పంత్ 19 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు.అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 387 పరుగులకు కుప్పకూలింది. సీనియర్ బ్యాటర్ రూట్ (104 పరుగులు) సెంచరీ సాధించాడు. బ్రెండన్ కార్స్ (56) జెమీ స్మిత్ (51) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. టీమ్ఇండియాలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అదరగొట్టాడు. ఐదు వికెట్లతో ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. నితీశ్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్ తలో 2, రవీంద్ర జడేజా 1 వికెట్ పడగొట్టారు.




# కపిల్ దేవ్‌ను దాటేసిన బుమ్రా

లార్డ్స్ టెస్ట్‌లో జస్ప్రీత్ బుమ్రా భారత ఫాస్ట్ బౌలర్లకు ఇప్పటివరకు కలలో కూడా సాధ్యం కాని దాన్ని నిజం చేశాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్న బుమ్రా, మూడో టెస్ట్ రెండో రోజు ఉదయం బంతి పట్టుకోగానే ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లపై సునామీలా విరుచుకుపడ్డాడు. అతను ఈ ఇన్నింగ్స్లో 5 వికెట్లు తీయడమే కాకుండా దిగ్గజ బౌలర్ కపిల్ దేవ్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు.లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి, జస్ప్రీత్ బుమ్రా తన కెరీర్‌లో 15వ ఐదు వికెట్ల ఘనతను పూర్తి చేసుకున్నాడు. దీనిలో స్పెషాలిటీ ఏంటంటే.. ఇది విదేశీ గడ్డపై బుమ్రా 13సార్లు ఐదు వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. దీంతో అతను కపిల్ దేవ్‌ను వెనక్కి నెట్టాడు. కపిల్ దేవ్ పేరు మీద 12 సార్లు ఐదు వికెట్లను తీసిన ఘనత సాధించిన రికార్డు ఉంది. ఇప్పుడు బుమ్రా విదేశీ గడ్డపై అత్యధిక సార్లు ఐదు వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు.విదేశీ గడ్డపై అత్యధిక ఐదు వికెట్ల ఘనతలు సాధించిన వారిలో జస్ప్రీత్ బుమ్రా టాప్ ప్లేసులో ఉన్నాడు. బుమ్రా తర్వాతి స్థానంలో భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ఉన్నాడు. అతను విదేశీ గడ్డపై 12 సార్లు ఐదు వికెట్లు తీశాడు. మూడో స్థానంలో భారత అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకరైన అనిల్ కుంబ్లే నిలిచాడు.. తను 10 సార్లు ఈ ఫీట్‌ను నమోదు చేసుకున్నాడు. ఇక నాలుగో స్థానంలో టీమిండియా సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ ఉన్నాడు. అతను 9 సార్లు ఈ ఘనతను సాధించాడు.లార్డ్స్ మైదానంలో ఏదో ఒక రికార్డును తమ పేరు మీద నమోదు చేసుకోవాలని ప్రతి క్రికెటర్ కలలు కంటారు. కానీ బుమ్రా ఈ మైలురాయిని చేరుకున్న తర్వాత కూడా చాలా సైలెంటుగా కనిపించాడు. శుక్రవారం ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ సందర్భంగా తన స్పెల్‌లో జోఫ్రా ఆర్చర్‌ను అవుట్ చేసి అతను ఐదు వికెట్లు పూర్తి చేసుకున్నాడు. అది బుమ్రాకు ఆ ఉదయం లభించిన నాలుగో వికెట్. తన అద్భుతమైన బౌలింగ్ సాయంతో భారత్ ఇంగ్లాండ్‌ను 387 పరుగులకే కట్టడి చేసింది.రెండో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్ 4 వికెట్ల నష్టానికి 251 పరుగులతో ముందుకు సాగింది. జామీ స్మిత్, బ్రైడాన్ కార్స్ హాఫ్ సెంచరీలు సాధించారు. అయితే, ఆ తర్వాత ఇంగ్లాండ్ జట్టు భారత బౌలర్ల ముందు తడబడింది.



## ఇద్దరు గొప్ప స్నేహితులు రాజకీయ ప్రత్యర్థులుగా మార్చిన 'మయసభ' టీజర్ విడుదల

### ఆగస్ట్ 7 నుంచి సోనీ లివ్‌లో స్ట్రీమింగ్

వైవిధ్యమైన కంటెంట్‌తో ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తోన్న వన్ అండ్ ఓన్లీ ఓటీటీ ఫ్లాట్ ఫామ్ సోనీ లివ్ తాజాగా మరో డిఫరెంట్ వెబ్ సిరీస్‌తో అలరించటానికి సిద్ధమవుతోంది. అదే 'మయసభ'. 'రైజ్ ఆఫ్ ది టైటాన్స్' ట్యాగ్ లైన్. వెర్సటైల్ ఫిల్మ్ మేకర్ దేవా కట్టా, కిరణ్ జయ కుమార్ దర్శకత్వంలో హిట్ మ్యాన్ అండ్ ప్రూడోస్ ప్రొడక్షన్స్ ఎల్.ఎల్.పి బ్యానర్స్‌పై విజయ్ కృష్ణ లింగమనేని, శ్రీహర్ష రూపొందించారు.

ఇద్దరు గొప్ప స్నేహితులు.. అయితే వారి రాజకీయ ప్రస్థానాలు వారి మధ్య తెలియని దూరాన్ని పెంచాయి. మానసికంగా ఎంత దగ్గరి వారైనా రాజకీయ చదరంగంలో ఒకరిపై ఒకరు ఎత్తులు వేసుకోక తప్పలేదు. అలాంటి ఇద్దరు స్నేహితుల కథే 'మయసభ'. ఇందులో కాకర్ల కృష్ణమ నాయుడు పాత్రలో ఆది పినిశెట్టి, ఎం.ఎస్.రామిరెడ్డి పాత్రలో చైతన్య రావు, ఐరావతి బసు పాత్రలో దివ్య దత్తా నటించారు.

జీవితంలో ఏదో సాధించాలి, ప్రజలకు అండగా నిలబడాలనే లక్ష్యంతో రాజకీయాల్లో అడుగు పెట్టిన ఇద్దరు స్నేహితుల దారులు ఎలా మారాయి? చెట్టాపట్టాలేసుకుని తిరిగిన వారే.. రాజకీయ గమనంలో ప్రత్యర్థులుగా ఎలా మారారు. ఇద్దరి గొప్ప స్నేహితుల మధ్య ఉండే స్నేహం, మానసిక సంఘర్షణ.. పొలిటికల్ జర్నీలో వారు ఎదుర్కొన్న పరిస్థితులను భావోద్వేగంగా ఆవిష్కరించిన వెబ్ సిరీస్ 'మయసభ'. ఈ సిరీస్ సోనీ లివ్‌లో ఆగస్ట్ 7 నుంచి తెలుగు, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈసందర్భంగా శనివారం రోజున సోనీ లివ్ 'మయసభ' ట్రైలర్‌ను విడుదల చేశారు. .


ప్రతి సన్నివేశంలో ఓ ఎమోషన్, ఫ్రెండ్ షిప్, ఎత్తుకు పై ఎత్తులు వేసే రాజకీయ చదరంగం.. ఎదుర్కొన్న ఆటు పోట్లు అన్నింటినీ దేవా కట్టా టీజర్‌లో అద్భుతంగా ఆవిష్కరించారు. ఇక డైలాగులైతే

★ ఫ్రెండ్ గా ఒక మాట చెప్పనా నాయుడు... యుద్ధం నీ ధర్మం
★ వ్యవసాయాన్ని మించిన చదువు లేదు పెద్దయ్య...
మా అందరికన్నా పెద్ద చదువు నీదే.
★ డబ్బులతో కొనలేనిది ఒకటే ఒకటి ఉంది... ప్రజల మనసు.
★ మడక దున్నే కులంలో పుట్టిన వాడికి నీకెందుకు అబ్బే రాజకీయం.
★ వసూలు చేసే కులం లో పుట్టిన రౌడీ వి నీకెందుకయ్యా వైద్యం.
★ ప్రతిపక్ష నాయకుడికి ఎందుకు ఫోన్ చేసినావ్.
ఫ్రెండ్ గానా.. ప్రత్యర్థి గానా?
★ ఏం జరుగుతుంది నాయుడు?
కురుక్షేత్రం.
★ ఇది చావో రేవో అర్థం కావడం లేదు రెడ్డి...
20 ఏళ్ల రాజకీయ జీవితం ఒక మేకప్ ఆర్టిస్ట్ చెప్పు కింద నలిగిపోతుంది అనుకోలేదు.
★ స్నేహితుడి గా ఒక మాట చెప్పు.
ఈ ఉచ్చు నుంచి బయటపడతానంటావా?
★ ఈరోజు నువ్వు గెలిస్తే...
ఆ గెలుపు నా చేతిలో వెన్నుపోటు అనే బాణం గా మారుతుంది.
ఆ బాణం నిన్ను ఓడించేంత వరకు వాడుతూనే ఉంటాను.
★ చివరికి పిల్లనిచ్చిన మామ తోనే ఉనికి కోసం పోరాడుతున్నాను.
I must go all the way.
వేరే దారి లేదు.

"మయసభ" టీజర్ లోని డైలాగులు తుటాల్లాగా కనెక్ట్ అవుతున్నాయి. గొప్ప స్నేహితుల కథగా ప్రారంభమై తరువాత రాజకీయ ప్రత్యర్థులుగా మారిన ఇద్దరి వ్యక్తుల పయనం.

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' నుంచి సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈరోజు ఆయన పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ శివరాజ్‌కుమార్ ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు. ఇంటెన్స్ చూపు, రఫ్ అండ్ టఫ్ లుక్‌తో శివరాజ్‌కుమార్ కనిపించే తీరు అదిరిపోయింది. ఈ చిత్రంలో 'గౌర్నాయుడు' అనే పవర్ ఫుల్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు.

ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

చిత్రానికి స్టార్ డిఓపీ ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న నవీన్ నూలి ఎడిటర్. వినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ చేశారు.

ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతూ "వర్జిన్ బాయ్స్" చిత్రం సక్సెస్ మీట్

రాజ్ గురు ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రాజా దారపునేని నిర్మాతగా దయానంద్ దర్శకత్వంలో జూలై 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం వర్జిన్ బాయ్స్. ఈ చిత్రంలో మిత్ర శర్మ, గీతానంద్, శ్రీహాన్, జర్నీఫర్, రోనిత్, అన్షుల, బబ్లు, కౌశల్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. అయితే ఎంతో ప్రేక్షక ఆదరణతో ఈ సినిమా విజయవంతమైన సందర్భంగా చిత్ర బృందం సక్సెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా సమక్షంలో కేక్ కటింగ్ తో చిత్ర బృందం వేడుకలు చేసుకున్నారు.




ఈ సందర్భంగా నిర్మాత దారపునేని రాజా మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. మా వర్జిన్ బాయ్స్ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. మాకు మొదటి నుండి సపోర్టుగా నిలిచిన మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నిన్న సిటీలోని వేరు వేరు థియేటర్లకు వెళ్లినప్పుడు అక్కడ ప్రజాదరణ చూసి ఎంత సంతోషం వేసింది. అయితే ఇంత గొప్ప ఆదరణ పొందుతున్న సినిమాపై కొంతమంది మీడియా ముసుగులో విషం జల్లుతున్నారు. మేము థియేటర్లలో చూసినప్పుడు ప్రేక్షకులకు ఈ సినిమా ఎంతగా నచ్చిందో స్వయంగా అర్థమైంది. కానీ పూల చొక్కా నవీన్ లాంటివారు మా సినిమా నుండి డబ్బులు డిమాండ్ చేసి అవి ఇవ్వకపోయేప్పటికి మాపై పగ పట్టి మా సినిమాను ప్రేక్షకులలో నెగిటివ్ చేసేందుకుగాను వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. కావాలని మా సినిమా ఇమేజ్ డామేజ్ చేసే విధంగా రివ్యూలు ఇస్తున్నారు. అలాగే మరికొందరు యూట్యూబ్ ఛానల్స్ సినిమా విడుదలకు ముందే సినిమాలపై నెగిటివ్గా రివ్యూలు ఇచ్చి ప్రేక్షకులను తప్పుదారి పట్టిస్తున్నారు. వారిపై ఇప్పటికే ఫిలిం చాంబర్లో కంప్లైంట్ చేశాము. లీగల్ గా కూడా వారిపై చర్యలు తీసుకుంటూ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేయడం జరిగింది. దయచేసి ప్రేక్షకులు అటువంటి వాడి రివ్యూలను నమ్మి మోసపోకండి. మా చిత్ర బృందానికి పనిచేసిన అందరికీ మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అన్నారు.

దర్శకుడు దయానంద్ మాట్లాడుతూ... "మా సినిమాను అన్ని విధాలుగా ఆదరించిన ప్రేక్షకులకు చాలా థాంక్స్. సినిమా టైటిల్ చూసి ఎలా ఉంటుందో అనుకున్నవారంతా థియేటర్లలో సినిమా చూశాక ఎంతగానో ఆదరించడం జరిగింది.

ఈ సినిమా కోసం కష్టపడిన అందరికీ నా ధన్యవాదాలు. అలాగే మా సినిమాపై విషం జల్లడానికి ప్రయత్నిస్తున్న వారిపై తప్పకుండా మేము చర్యలు తీసుకుంటాము. అలాగే నటీనటులపై అతను చేసిన కామెంట్లపై కచ్చితంగా చర్యలు తీసుకుంటున్నాము. మా సినిమాను థియేటర్లో చూసి ప్రతి సీనుకు కనెక్ట్ అయ్యి ఎంజాయ్ చేసిన ప్రేక్షకుల ఆదరణను మేము నమ్ముతాము. సినిమా మరింత విజయం సాధించిపోతుంది" అన్నారు.

నటుడు గీతానంద్ మాట్లాడుతూ... "మా సినిమాను మంచి విజయం సాధిస్తూ ముందుకు వెళ్లడం మాకు ఎంతో సంతోషకరంగా ఉంది. దానికి కారణమైన మీడియా వారికి, అలాగే చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు మా ధన్యవాదాలు. ఎంతో మంది కలిసి ఎంతో కాలం కష్టపడి ఒక సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాము. అటువంటి సినిమాలు సపోర్ట్ చేసి ముందుకు తీసుకుని వెళ్లాలి. అంతేకానీ కొత్తవారు అంటూ సపోర్ట్ చేయకుండా ఉండకపోగా నెగిటివ్గా మాట్లాడటం అనేది తప్పు. నాది ఈ వర్జిన్ బాయ్స్ మూడో సినిమా. దయచేసి సినిమాలపై నెగిటివ్ ప్రచారం చేయకండి" అన్నారు.

నటుడు శ్రీహాన్ మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. ముందుగా మా సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు నేను మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మొదటిసారి నన్ను నేను వెండితెరపై చూసుకోవడం నాకు చాలా సంతోషకరంగా అనిపించింది. మా సినిమాకు ఏ సర్టిఫికెట్ రావడంతో పిల్లలను ఈ సినిమాకు దూరంగా ఉంచాలని కోరుకుంటున్నాను. అలాగే సినిమాను మరింత సపోర్ట్ చేసి ఇంకా విజయం సాధించేందుకు తోడ్పడాలని కోరుకుంటున్నాను" అంటూ ముగించారు.

## 7 ఏళ్లు పూర్తి చేసుకున్న ట్రెండ్ సెట్టర్ " ఆర్ ఎక్స్ 100 "

కొన్ని కథలు, అవి క్రియేట్ చేసిన రికార్డులు, ఏళ్ళు గడిచినా అలా చెక్కుచెదరకుండా మిగిలిపోతాయి, విడుదలైన మొదటి రోజున వచ్చిన రెస్పాన్స్ చిరకాలం కళ్ళ ముందు మెదులుతూ ఉంటుంది. అలాంటి సినిమానే దర్శకుడు అజయ్ భూపతి – హీరో కార్తికేయ మొదటి చిత్రం "ఆర్ ఎక్స్ 100 ".

7 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈ రియల్ కల్ట్ బ్లాక్బస్టర్ చిత్రానికి



ఇప్పటికీ ప్రేక్షకుల మనసులలో విభిన్న స్థానం ఉంది.

చిన్న సినిమాగా కార్తికేయ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ లో, ఓ చిన్న టౌన్ నేపథ్యంలో నడిచిన ఈ రియలిస్టిక్ లవ్ స్టోరీ తెలుగు రాష్ట్రాల్లో 26 సెంటర్లలో 50 రోజులు ప్రదర్శితమైంది. 2 కోట్లతో నిర్మించిన చిత్రానికి బాక్సాఫీస్ వద్ద 25కోట్లకు పైగా వసూళ్ళు రాగా డిస్ట్రిబ్యూటర్లకు భారీ లాభాలు తెచ్చిపెట్టింది.

సినిమా విడుదలకు ముందే పాటలు, ట్రైలర్ తో విపరీతమైన బజ్ క్రియేట్ చేసుకుని, దర్శకుడు అజయ్ భూపతి – హీరో కార్తికేయ హై వోల్టేజ్ కంటెంట్, పెర్ఫార్మెన్స్ తో సినిమా విడుదలైన మొదటి రోజు నుండే యువతకు బాగా కనెక్ట్ అయ్యింది. ఒక్క తెలుగు భాషలోనే కాకుండా హిందీ, ఒడియా, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని రీమేక్ చేయగా తమిళ్ మరియు ఇతర భాషల్లో కూడా రీమేక్ చేసే చర్చలు జరిగాయి. ఈ చిత్ర కథ, కథనాల ప్రేరణతో తెలుగుతో పాటు ఇతర భాషల్లో చాలా చిత్రాలు తెరకెక్కాయి.

దర్శకుడు అజయ్ భూపతి, హీరో కార్తికేయ, హీరోయిన్ పాయల రాజ్ పుత్, చిత్రంలో నటించిన నటీనటులు, టెక్నీషియన్ల కి ఆ తరువాత అద్భుతమైన అవార్డులు, అవకాశాలు రాగా, వారి కెరీర్లో మొదటి మేటి చిత్రంగా "ఆర్ ఎక్స్ 100" ఎప్పటికీ నిలిచిపోతుంది.

ఈ చిత్రానికి ఉన్న కల్ట్ ఫాలోయింగ్ వల్ల రీ–రిలీజ్ కి కూడా విపరీతమైన డిమాండ్ ఉంది. అయితే, అది త్వరలో జరగాలని ప్రేక్షకులతో పాటు ఇండస్ట్రీ వర్గాలు కూడా ఎదురుచూస్తున్నాయి.



## "కపుల్ ఫ్రెండ్లీ" మూవీ నుంచి హీరో సంతోష్ శోభన్ బర్త్ డే పోస్టర్ రిలీజ్

### త్వరలో తెలుగు, తమిళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా "కపుల్ ఫ్రెండ్లీ". ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీ గా "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా తెరకెక్కుతోంది.

ఈ రోజు హీరో సంతోష్ శోభన్ పుట్టినరోజు సందర్భంగా విశెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పోస్టర్ చూస్తే చెన్నైలో లైఫ్ లీడ్ చేస్తున్న మిడిల్ క్లాస్ తెలుగు అబ్బాయిగా సంతోష్ శోభన్ కనిపిస్తున్నారు. చెన్నై నగరం బ్యాక్ డ్రాప్ లో సాగే ఈ ప్రేమ కథా చిత్రం ప్రేక్షకులకు ఒక కొత్త ఫీల్ ఇవ్వనుంది.

అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా త్వరలోనే తెలుగు, తమిళ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## ఆ గ్యాంగ్ రేపు 3' ఫస్ట్ లుక్ విడుదల

ఇంతకు ముందు 45 మిలియన్స్‌కు పైగా యూట్యూబ్‌లో వ్యూస్ సాధించి వైరల్ షార్ట్ ఫిల్మ్‌గా పేరుపొందిన 'ఆ గ్యాంగ్ రేపు'తో పాటు విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల అభినందనలు పొందిన స్వీకెల్ చిత్రం 'ఆ గ్యాంగ్ రేపు-2' షార్ట్ ఫిల్మ్‌ను రూపొందించిన టీమ్ నుండి రాబోతున్న మరో సన్సేషనల్ క్రైమ్ థ్రిల్లర్ 'ఆ గ్యాంగ్ రేపు-3' త్వరలోనే ప్రముఖ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. దర్శకుడు యోగీ కుమార్ ఈ సినిమాను ఎంతో ఎమోషనల్‌గా, నిజాయితీగా.. అందరి హృదయాలకు హత్తుకునే విధంగా తెర మీదకి తీసుకొస్తున్నారు. ఇంతకు ముందు ఆయన దర్శకత్వంలో రూపొందిన తొలి ఫీచర్ ఫిల్మ్ లవ్ యూ టూ ఓటీటీలో ప్రేక్షకుల మెప్పు పొందింది. ఈ సారి ఈ ఆ గ్యాంగ్ రేపు-3 ఆయనకు దర్శకుడిగా మరింత గుర్తింపు వస్తుందనే నమ్మకంతో ఆయన ఉన్నారు. నరేన్ అన్నసాగరం, ప్రీతి సుందర్ ఈ చిత్రంలో హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. సహచర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నోక్షియస్ నాగ్స్ నిర్మించిన ఈ చిత్రానికి, హ్యాండ్ హెల్డ్ స్టైల్ చిత్రీకరణ చేసిన సినిమాటోగ్రాఫర్ నాని ఐనవెల్లి విజువల్స్ మరింత ఎంగేజింగ్ గా ఉంటాయి. కథన వేగం, మూడ్‌ను ఖచ్చితంగా నిలబెట్టిన ఎడిటర్ అనిల్ కుమార్ జల్లు కట్ ఈ సినిమా టెన్షన్‌ను అద్భుతంగా పటిష్టం చేసింది.మరియు 2017లో మొదటి SIIMA షార్ట్ ఫిల్మ్ అవార్డు గెలుచుకున్న సంగీత దర్శకుడు, కన్నడ హిట్ షుగర్ ఫ్యాక్టరీకి సంగీతం అందించిన కబీర్ రఫీ అందించిన నేపథ్య సంగీతం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ.స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్ మరియు విడుదల తేదీ త్వరలో ప్రకటించబడనుంది! కంటెంట్ ట్రైలర్ జూలై 16న విడుదల కానుంది.





## మై బేబి సెన్సార్ పూర్తి - ఈ నెల 18న గ్రాండ్ రిలీజ్

తమిళంలో ఘన విజయం సాధించిన 'డీఎన్ఏ' మూవీ తెలుగులో 'మై బేబీ' పేరుతో విడుదల కానుంది. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూలై 18, 2025న గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రేమిస్తే, జర్నీ, షాపింగ్‌మాల్, పిజ్జా వంటి విజయవంతమైన అనువాద చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన నిర్మాత సురేశ్ కొండేటి ఈ 'మై బేబి'ని కూడా తెలుగులో విడుదల చేస్తున్నారు. అధర్వ మురళి, నిమిషా సజయన్ జంటగా నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్‌కి నెల్సన్ వెంకటేసన్ దర్శకుడు. 2014లో ఒక సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్ జీవితంలో జరిగిన దుర్ఘటన నేపథ్యంలో ఈ కథ సాగుతుందని, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో రూపొందిన భావోద్వేగపూరిత కథాంశమిదని మేకర్స్ చెబుతున్నారు. ఎస్.కె.పిక్చర్స్ ద్వారా ఈ సినిమా విడుదల కానుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756